ఆంధ్ర-మాళవికాగ్నిమిత్రము.

వేదము - వేంకటరాయశాస్త్రిచే విరచితము.

ప్రథమ ముద్రణము.

చెన్నపురి
ఇండియా ప్రింటింగు ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1919.

 [దీనివెల 12 అణాలు.

పెద్దలకు విన్నపము.

నేను ఆంధ్రసాహిత్యపరిషన్నిష్పాదితమైన శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు సంపాదకాధికారమున నున్న 1916-7 సం॥ ల కాలములో 1916-వ సం॥ మున అప్పటికి బహువర్షములకు పూర్వము నారచియించియుండిన బొబ్బిలియుద్ధనాటకమును ప్రకటించితిని.

ఆయధికారమునుండి నేను తొలంగిన 1918 ఫిబ్రవరిమొదలు ఆ సెప్టెంబరుదనుక ఆరోగ్యము తప్పియుంటిని. అనంతరము సచ్ఛిక్షిత విష్ణుచిత్తీయముద్రణమునకు అవతారిక వ్రాయం దొడంగితిని. తన్నిమిత్తమై పెక్కుగ్రంథములను ఆంధ్రగీర్వాణభాషలయందు ఇంచుమించుగా మున్నూటిని పఠించుట ఆవశ్యకమైనది. అట్లు పఠించుటలో దొరకినవిశేషములలో కొన్నింటిని గూర్చి సైఁ జెప్పిన యవతారికను మూఁడు భాగములుగా నుద్దేశించి అందు రెండు భాగములు వ్రాసితిని. ఇప్పటికిని మూఁడవ భాగము వ్రాయవలసి యున్నది. అవతారికారచనక్లేశము కరము దుర్భర మగుచుండినందున నడుమ నడుమ విశ్రాంతికై పూర్వోక్తవిశేషములలో కొన్నింటి నవలంబించి, తిక్కనవిజయము, విమర్శవినోదము అను వ్యాసములను రచించితిని. అనంతరము అనేకమనోవ్యాపారము శక్యముగాని యీ కడచిన వేసవిదినములలో విష్ణుచిత్తీయ టీకావిశేష రచనము కొంచెము నిలిపితిని. కాలయాపనకొఱకు మాళవికాగ్నిమిత్రోత్తరరామచరితములను ఆంధ్రీకరించితిని. ఈ కాలమందు వ్రాతపుస్తకము అముద్రిత మగుచో నించు అరచితప్రాయము గావున, ఈ తుది రెంటిని ముద్రింప నడుముకట్టియు, ఎల్లవారికిం దెలిసిన కారణముచేతనే, ముద్రింపక యుంటిఁగా—

ఆంధ్ర గైర్వాణ నాటకాలంకారాది సాహిత్యరసజ్ఞులును,
పండితమిత్రులును, విద్యాభిమానులు, పంటకులవతంసులు
[నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా విడవలూరువాస్తవ్యులు]

శ్రీయుత దొడ్లా రామిరెడ్డిగారు,

మాళవికను ముద్రించుటకు వలయుసర్వధనమును నాకుఁ బంపి
దానిముద్రణమునకు నన్ను సమర్థుం గావించినారు.

వారికి శాశ్వతకీర్తితోడి సకలశ్రేయములను లక్ష్మీసరస్వతులు ఒసంగుదురు గాక యని కోరుచు, ఈగ్రంథమును ముద్రించినాఁడను.

ఈనాటకములను నేను రచించుట చాపలముచేతనే గాని, ప్రజ్ఞాగర్వముచేత గాదు. శ్రీవిక్రమసింహపుర్యాంధ్రభాషాభిమాని సమాజమువారు మత్కృతులనే ప్రయోగింపఁ గోరుదురుగావున, వారికి ప్రయోగార్హము కాళిదాసీయ మైన మాళవికకును అతిశాకుంతలమైన యుత్తరరామ చరిత్రకును ఆంధ్రానువాదములు లేకపోవా అనునభిమానంబును ఏతద్రచనకు కారణమైనవి.

ఉపోద్ఘాతము.

మాళవికాగ్నిమిత్ర విక్రమోర్వశీయాభిజ్ఞానశాకుంతలములు కాళిదాసనాటకత్రయ మని ప్రఖ్యాతము గదా. అందు గుణాతిశయము లెల్లను యథోత్తరము పెంపొందిరియున్నవి. మూఁడును మదనుని జయభేరులే. మూఁటను శృంగారమే అంగి. అయినను భేదములు గలవు:—మూఁటనుం గ్రమముగా రాచకన్య, స్వర్వేశ్య, మునికన్యయు, నాయికలు. తొలిదానం గామసిద్ధి కలదు. రెండవదాన పుత్త్రోత్పాదనరూపధర్మంబును. మూఁడవదాన ఆరెండింటితోఁగూడ పరపరిగ్రహ పరాఙ్ముఖతయు ధర్మదార పరిత్యాగ జనితానుశయంబును ఉత్కటములు. ఏవమాదిగుణాతిశయముల చేత శాకుంతలము లోకములో నాటకరాజ మయినది.

అయినను ఇందును నాయకునియందు స్వార్థపరతయే కనఁబడు చున్నది. ఉత్తరరామచరిత్రములో భవభూతి స్వార్థపరతను అధఃకరించి లోకారాధన వ్రత ధ్వజమును స్థాపించినాఁడు. దానంజేసి పెద్దలచిత్తమున నదియే శాకుంతలమునకన్న నుత్కృష్ట మైనది. నామగ్రహణ క్రమముననే ఈత్రయమున కాళిదాసభారతి ముగ్ధామధ్యాప్రౌఢావస్థలం జూపుచున్నది. దానంజేసి అదియు [illegible] మని యొన్నఁదగి యున్నది.

ఇందు మాళవిక రత్నావళీప్రియదర్శికలకు రెంటికిని అనుకృతి యనం దగియున్నది. మల్లిక మాలతికి అనుకృతి. అనుకృతి యేదో అనుకృతమేదో నిర్ణయించుట కొన్నిసమయములలో దుష్కరము. అయినను అందులకు రెంటినిం జక్కఁగా పరిశీలించి రసమెఱింగిన విద్వాంసుల సూక్ష్మదృష్టి మంచి తార్కాణము. దానికి చరిత్రనిర్మాతలు కవుల కాలములను నిర్ణయించునప్పుడు పైతార్కాణమును సయితమును పరికించుకొనుట న్యాయ్యము. కొందఱు కాళిదాసుని ఖ్యాతిని బట్టి మాళవికయే రత్నావళీ ప్రియదర్శికలయందు అనుకృత మని వాదింతురు. పైయాడంబరమును ఒప్పరికించి లోఁగుట్టుం గనిపట్టుట సమంజసము. 40, 50 సం॥ లకు ముందు నుండి మాళవికం గూర్చిన పైమదభిప్రాయమును నేను ప్రసక్తమగునప్పుడు వెల్లడించుచుంటిని. దానినే పూర్వచరిత్ర నిర్మాత లగు సాధునికసూక్ష్మమతులు ఇటీవల అంగీకరింపఁ దొడంగినారు. రసికశిఖామణు లగు పఠితలు రెంటనుం గల [illegible]

పోది విశేషములు ఎదురెదుర దెలియునట్లుగా పట్టికలు వ్రాసి చూపించుట చిత్తరంజకము.

అందులకు సహాకారముగా రత్నావళీకథావస్తువును ఇంచుక తెలిపెద:- రత్నావళి (=సాగరిక) సింహళేశుని కూఁతురు; కౌశాంబీపతియగు వత్సరాజు దేవేరి యగు వాసవదత్తకు మేనమామకూఁతురు. ఆమెను పెండ్లియగువాఁడు సర్వభూమండలము నేలు నని సిద్ధుఁడొకఁడు ఆదేశించెను. దానంజేసి వత్సరాజునకు ఆమెను దేవిగా నొసంగు మని తన్మంత్రి యౌగంధరాయణుఁడు సింహళేంద్రుని తమకంచుకిముఖము గా నడిగెను. సింహళుఁడు ఆమె నొసంగెను. అనంతరము ఆమెం దోడ్కొని సముద్రమార్గమున ఆకంచుకియు సింహళేశ్వరునిమంత్రియు వచ్చుచున్న యోడ దారిలో తుపానులో పగిలినది. రత్నావళి ఒకపలకను తెప్పగాఁగొని నీటిపైఁ దేలుచుండెను. ఆమెను వత్సరాజు రాజధాని యగు కౌశాంబివాఁడయిన యొక వణిజుఁడు ఆదారినే వచ్చుచుం గాంచి తనయోడలో నెక్కించుకొని తెచ్చి యౌగంధరాయణమంత్రి కప్పగించెను. మంత్రి యామెను వాసవదత్తాదేవి కొసంగి యంతఃపురము చేర్చెను. ఆమె కడనుండి సాగరిక వసంతోత్సవములో రాజుం గాంచి వలచి వలరాయని కాఁకలం జీకాకుపడుచుండెను. పిమ్మట వత్సరాజు ఆమెను చిత్తరువులోఁ గాంచును; అనంతరము ఉపాయములచే ఆమెతో సమాగమముం బొందును. అది యెఱిఁగి పట్టమహిషి వాసవదత్త ఆమెను అంతఃపురములోనే కారాగృహములో వైచెను. అట్లుండ ఐంద్రజాలికుఁ డొకఁడు వచ్చి తనవిద్యచేత నని తెలియ నీయక అంతఃపుర మెల్ల నిప్పంటుకొన్నట్టు కనఁబడం జేసెను. వాస్తవ మయినగృహదాహమే యని భయపడి వాసవదత్త సాగరికను చెఱలో వైచినందులకు శోకించును. అంతట రాజు పోయి సాగరికను మంటల నడిమినుండి తెచ్చును. నిప్పు మాయ మగును. ఆ సమయానకు అచటికి ఓడ పగిలినప్పుడు చెదరిపోయిన వారు సింహళేంద్రమంత్రి వసుభూతియు వత్సరాజకంచుకి బాభ్రవ్యుఁడును వత్తురు. మంత్రి సాగరికను గుర్తుపట్టును. అప్పుడు వాసవదత్త సాగరికను తనమామకూఁతు రని యెఱింగి ఆమెను రాజు వివాహమాడఁటకు అంగీకరించును.

ఇట రత్నావళిలో ఇంద్రజాలమువలన నైనకార్యము మాళవికలో విదూషకుని పాముకాటుతంత్రమువలన నెఱవేఱినది. రెంటను వానరకృతబిభీషికయుం గలదు. ఇట్లే సవిమర్శముగా రెంటినిం జదివిన సామ్యములు పెల్లుప్పతిల్లును.

వీనియందెల్ల చతుఃక్రీడితమనస్సంగములు వలసియున్నవి. అందులకు విరళనేపథ్యమున నృత్తగీతములు రాజకన్యకావున మాళవికకు ఉచితములైనవి. ఊర్వశియందు పురూరవునికి మనస్సంగము ఏకరథంబున నొండొరువుల నొరయుచుం గూర్చుండుటయు,

ఊర్వశి కుద్ధారము కలిగినప్పుడు అతనిపైఁ బడుటయు, అతనిం గృతజ్ఞతతోఁ గామ ప్రేరిత సవిభ్రమ దృష్టులతోఁ గాంచుటయు, అని కులకన్యలతో ముచ్చటిల్లని కారణవిశేషములచే స్థిరముగా నాటుకొన్నది. మునికన్య యగు శకుంతలతో ని ట్టివియు ముచ్చటిల్లవు. కాన అందులకై కాళిదాసుఁడు ప్రియదర్శికలోని తుమ్మెదలగుంపునుండి ఒకతుమ్మెదం దెచ్చికొన్నాఁడు. అది పైకొనఁగా నామె పడినతత్తఱపాటును ఆతుమ్మెదం గాంచినయాజకుకుఁడాపులును [అకామాఽపి హి==] కామప్రేరితములు గానివే కామప్రేరితము లైనశృంగారచేష్టలతోడి సవిభ్రమదృష్టులం బోలె దుష్యంతునికి మనస్సంగముం గలిగించినవి. ఇట్లు శాకుంతలములోని

"యతో యతః షట్చరణోఽభివర్తతే
తత స్తతః ప్రేరిత లోల లోచనా
వివర్తితభ్రూ రియ మద్య శిక్షతే
భయా దకామాఽపి హి దృష్టివిభ్రమమ్."

క. "ఎందెందుఁ దేఁటి పైకొను
నందందే బెదరి కనుచు నలుకున నేర్చెన్
సుందరి బొమలాట మొదల్
కందర్పుఁడు నేరుపకయె కనువిభ్రమముల్."

అను శ్లోకము కాళిదాసుని విజయవ్యథముగాను, "అకామాపిహి" అను నియతాక్షరములు తద్వ్యాఖ్యాంశకములోని పదసందర్భాలుగాను ఉన్నవి. అట్టి యీరసఘుటికను "అనిచ్ఛ" అనియు, "ఎన్నక" అనియు అనువదించుట గుఱికి బారెఁడు దూరముగా నున్నది.

వర్ణనీయములైన యితర మదనావస్థావిశేషముల సొంపు పెంపులను గ్రంథవిస్తరభయముచే నిట తడవ నైతిని.

మౌర్యవంశ్యుఁడైన బృహద్రథుని రాజ్యమును తన్మంత్రి పుష్యమిత్రుఁడు అగ్నిమిత్రునితండ్రి హరించి తనవంశమునకుం దెచ్చికొనియె నని విష్ణుపురాణమందును భాగవతమునందును చెప్పఁబడియున్నది.

మదరాసు,
8—8—1919.

వేదము - వేంకటరాయశాస్త్రి.

ఈ నాటకమందలి పాత్రములు.

పురుషులు.

(సూత్రధారుఁడు
పారిపార్శ్వకుఁడు)
గణదాసుఁడు } నట్టువొజ్జలు
హరదత్తుఁడు }
అగ్నిమిత్రుఁడు-విదిశారాజు
వాహాతకుఁడు-మంత్రి
గౌతముఁడు-విదూషకుఁడు
మౌద్గల్యుఁడు-కంచుకి
(ఇద్దఱు వైతాళికులు)
సారసకుఁడు-కుబ్జుఁడు

స్త్రీలు.

పండితకౌశికి-పరివ్రాజిక
వకుళావళిక } చేటికలు
కౌముదిక }
ధారిణి-అగ్నిమిత్రుని దేవి
మాళవిక-నాయిక
మధుకరిక-ఉద్యానపాలిక
సమాభృతిక-పరివ్రాజికపరిచారిక
ఇరావతి-భట్టిని
నిపుణిక-ఇరావతిచేటి
జయసేన-ప్రతీహారి
నాగరిక-చేటి
రజనిక-శిల్పకారిక
జ్యోత్స్నిక- ,,

మాళవికాగ్నిమిత్రము.

నాటకము.

సీ. శ్రీమీఱు భక్తచింతామణీభూత మా
        నేకేశ్వరత్వమం దిరవుకొనియు,
    నాదట నుత్తరీయంబుగా నజినంబు
        ధరియించు నెప్పుడుఁ దా నెవండు?
    దయితను సామేనఁ దాల్చియు నాద్యుఁ డౌ
        నవిషయమతు లగుయతుల కెవఁడు?
    అఖిలవిశ్వముఁ దనయష్టమూర్తులచే భ
        రించుచును నహంకరింపఁ డెవఁడు?
తే. ఆమహేశుండు కరుణ నాత్యంతికముగ
        మీకుఁ దామసవృత్తి శమింపఁ జేసి
    మంచిమార్గంబు పొడగాంచు నంచు దెలిపి
        సకలనిశ్శ్రేయసంబు లొసంగుఁ గాత.

ప్రస్తావన.

నాంద్యంతమున

సూత్రధారుఁడు.—(నేపథ్యమువైపు చూచి) మారిషా, ఇటు రమ్ము.

పారిపార్శ్వకుఁడు—(ప్రవేశించి) ఇదిగో వచ్చితిని భావా.

సూత్ర.—ఈ సభాసదులు నా కానతిచ్చినారు. ఏమని యనఁగా—కాళిదాసగ్రథితవస్తువును మాళవికాగ్నిమిత్ర మను నాటకమును ఇప్పుడు ఈవసంతోత్సవములో ప్రయోగింపవలయు నని. కావున మీరు సంగీతక మారంభింపుఁడు.

పారి.—వలదు; వినుము. ప్రఖ్యాతకీర్తులైన భాస సౌమిల్లి కవిపుత్రాదుల ప్రబంధములను మాని ఈసభాసదులు నేఁటికవి యైన యీకాళిదాసుని కృతిని బహూకరించుచున్నారేమి?

సూత్ర.—ఇహిహీ! తెలివి మాలినమాటను పలికితివి! చూడు.

ఆ. ప్రాఁత దైనమాత్ర భవ్య మై కబ్బంబు
క్రొత్త దైన యంతఁ గొదువపడునె!
ప్రాజ్ఞుఁ డరసి రెంటి భవ్యంబుఁ గైకొను
మూఢుఁ డొరులపల్కె ముట్టనమ్ము.

పారి.—సరియే. పెద్దలు ప్రమాణము.

సూత్ర.—కావున, నీవు త్వరపడుము.

తే. తొలుత నీసభ యిడఁగ నాదలను నేను
గొన్నయాజ్ఞను సాధింపఁ గోరినాఁడ;
కొలువులోన వలంతి యాకొలువుఁజెలువ
దేవిధారిణియాజ్ఞ సాధించునట్లు. 3

[అని నిష్క్రమింతురు.

ప్రస్తావన ముగిసినది.

మిశ్రవిష్కంభకము.

[అంతట: చేటి ప్రవేశించును.]

చేటి.—దేవి ధారిణి నన్నాజ్ఞాపించింది. ఇప్పు డిప్పుడే నేర్చుకొంటూవున్న ఛలితనాట్యంలో మాళవిక ఏలా గున్నదో అని నట్టువాజ్ఞను గణదాసయ్యను అడగమని.— అందుకోసము సంగీతశాలకే వెళ్తాను. [అని పరిక్రమించును.

[అంతట చేత నొకయాభరణముం గొని
యింకొకచేటి ప్రవేశించును.]

ప్రథమ.—(రెండవదానిం జూచి) ఓ కౌముదికా, ఎందుకే నీకింత బడాయి; దగ్గరనే దాటి వెళ్లుతూ, ఇటువైపు చూడనైనా చూడవు?

కౌముదిక.—ఓహో! వకుళావళికా? చెలి, దేవిగారి యీవుంగరాన్ని పాముముద్ర చెక్కడాన్ని శిల్పకారుడినుంచి తెస్తూ, దీన్ని బాగా పరకాయించి చూస్తూ, నీచేత నిందపాలైనాను.

వకుళా.—(చూచి) దీనిమీద నీచూపు నాటుకోవడం న్యాయమే. ఈవుంగరంచేత నీముంజెయ్యి పువ్వుపూచినట్టు నాకు తోస్తూవుంది, ఈ కిరణాలు దాని అకరువుల్లలాగ మెరుస్తూ ఉన్నవి.

కౌము.—ఒకే నీ వెక్కడికే వెళ్తూవున్నావు?

వకుళా.—దేవిగారు ఆజ్ఞాపించినారు- నట్టువొజ్జని గణదాసయ్యని మీదగ్గిర నేర్చుకోవడంలో మాళవిక ఏమాత్రంగావుందని అడిగిరమ్మని. అందుకోసం వెళ్తున్నాను.

కౌము.—సఖీ, ఈనాట్యం నేర్చుకోవడం మూలంగా మాళవిక దగ్గిర లేక పోయినా, దొరవారు దాన్ని చూచినా రటే!

వకుళా.—అవును చూచినారు. చిత్తరువులో రాణీగారిపక్క నుండగా చూచినారు.

కౌము.—అది యేలాగ?

వకుళా.—దేవిగారు చిత్రశాలలో ముచ్చి కొత్తగా రంగులు వేసిన చిత్తరువు చూస్తూ వుండిరి. అంతలో దొరగారు అక్కడికి వచ్చినారు.

కౌము.—అంతట? అంతట?

వకుళా.—అంతట మరియాద అయినతర్వాత దొరవారు రాణీగారితో కూడా ఒకటే ఆసనంమీద కూర్చుని చిత్తరువులో దేవిగారిపక్కను పరిజనంలో ఉన్నదాన్ని చెంగటిపరిచారికని చూచి దేవిగారిని అడిగినారు.

కౌము.—ఏ మని?

వకుళా.—"దేవి, ఈపిల్లను ఇంతకు ముందు నే నెప్పుడును చూచియుండ లేదు, నీచెంగట వ్రాయబడియున్నది. దీనిపే రేమి?" అని.

కౌము. — నిశ్చయంగా ఆకృతివిశేషాలమీద ఆదరం నాటుకొంటుంది. తర్వాత తర్వాత!

వకుళా.—ఆమాటని దేవి బదులు చెప్పక ఊరకుంది. అంతట దొర శంక గలిగి మళ్లీమళ్లీ అడగ నారంభించినాడు. ఎంతటికిన్ని దేవి చెప్పకపొయ్యేటప్పటికి పిల్ల వసులక్ష్మి చెప్పింది "బావా, ఇది మాళవిక." అని.

కౌము.—(చిఱునవ్వుతో) పరివ్రాజికకు సరిగా వుంది గదా. తర్వాత యేమైంది చెప్పు.

బకుళా.—ఇంక నేముంది? ఇప్పుడు దేవిగారు మాళవికని మహాజాగర్తగా ఏలినవారి కంటబడకుండా కాపాడుతున్నారు.

కౌము.—ఒకే, నీపనికి నీవు వెళ్లు. నేనున్నూ దేవిగారికి ఈవుంగరాన్ని ఒప్పగిస్తాను. [అని నిష్క్రమించును.

బకుళా.—(పరిక్రమించియు చూచియు) ఇదుగో నట్టువాళ్ల గణదాసయ్య. ఈయనే కవుపడుతాను. [అని పరిక్రమించును.

గణదాసుఁడు.—(ప్రవేశించి) ఎల్లవారును తమకులవిద్యను హెచ్చుగా గణింతురు. కాని, మాకుమాత్రము నాట్యమునుగూర్చి గౌరవము మిథ్య గాదు. ఏల యన.—

మ. అమరశ్రేణికిఁ గాంతచాక్షుషసుఖం బందు ర్మునుల్దీని, న
య్యుమతో సత్తినమేన దీనిఁ గొనె నాయుగ్రుండు భంగిద్వయిన్,
సమవేక్ష్యం బిట లోకచర్య త్రిగుణోజాతంబు నానారసం,
బమరు న్నాట్యము భిన్నకౌతుకజనైకారాధనశ్రేష్ఠమై. ౪

బకుళా.—(సమీపించి) అయ్యా, దండము.

గణ.—కల్యాణీ, చిరకాలము జీవింపుము.

బకుళా.—అయ్యా, దేవిగారు అడిగి రమ్మన్నారు. 'ఉపదేశం గ్రహించడంలో మీకు శిష్యురాలు ఎక్కువగా కష్టం కలిగించడం లేదు గదా,' అని.

గణ.—దేవికి విన్నవింపుము - మాశిష్య పరమనిపుణురాలును మేధావినియు నని. పెక్కుమాట లేల?

ఆ. నేను భావికమును నేర్పుదునో యాడ
దేని దేని బాల దాని దాని,
నేర్పినంతకంటె నిజవిశేషములతో
బదులు నాకు నేర్పుపగిది నాడు. ౫

బకుళా.—(ఆత్మగతము) ఇరావతిని మించుతుం దని తలుస్తాను. (ప్రకాశము) గురువుగారు మీరు ఈవిధంగా సంతోషించడంచేత మాశిష్య యిప్పుడు ధన్యురాలు.

గణ.—కల్యాణీ, అట్టివారు సులభముగా దొరకరు; కావున, అడిగెదను. ఆ పాత్రను దేవి యెక్కడనుండి తెప్పించినది?

వకుళా.—దేవిగారికి క్రిందికులమువాడు వీరసేను డని తోడబుట్టినవాడు ఉన్నాడు. అతణ్ని ఏలినవారు నర్మదయొడ్డున గడిదుర్గంలో ఎల్లరక్షణకోసం వుంచివున్నారు. అతడు శిల్పవిద్యలో ఈపిల్ల తెలివిగలదని దీన్ని అక్కగారికి కానుక పంపినాడు.

గణ.—(స్వగతము) ఆకృతివిశేషమునుబట్టి యీమె యెవరో గొప్పయింటి పిల్ల అని తలంచెదను. (ప్రకాశము) కల్యాణీ, నాకును కీర్తి కలుగును. ఏల యన,

తే. గురువు నేర్పెడు కళ చెందు గుణముపేర్మి
పాత్రతల్లజమునయందుఁ బడియె నేని;
మొగులు గురిసెడునీరు సముద్రశుక్తి
నడరి ముక్తాఫలం బయి యలరునట్లు.

వకుళా.—అయ్యా, మీశిష్య యిప్పుడు ఎక్కడ వుంది?

గణ.—ఇప్పుడే పంచాంగాభినయము నేర్పి నేను అలపు తీర్చుకొమ్మని పంపఁగా దిగ్గియ కనఁబడెడు కిటికీలో కూర్చున్నదై చల్లగాలి ననుభవించుచు ఉన్నది.

వకుళా.—అట్లయితే అయ్యగారు నాకు సెలవియ్యండి; నేను వెళ్లి అయ్యగారి సంతోషాన్ని చెప్పి ఆమెకి ఉత్సాహం వర్ధిల్లజేస్తాను.

గణ.—పోయి నీసఖిని చూచుకొమ్మ. నేనును నాకిపుడు విరామము కలిగినది గావున ఇంటికి పోయెదను. [అని నిష్క్రమింతురు.

మిశ్రవిష్కంభకము సమాప్తము.

[నేపథ్యమున]

చాలింపు చాలింపు. ఎంతయని బఢాయి కొట్టుకొనెదవు? రాజుగారియెదుర నే మనలో హెచ్చెవరో తగ్గెవరో స్పష్టపడున్నదే.

రాజు.—(ఆకర్ణించి) మిత్రమా, నీకునీతివృక్షము పూవు పూచినది.

విదూ.—ఫలాన్ని కూడా చూస్తావు.

[అంతట కంచుకి ప్రవేశించును.]

కంచుకి.—దేవా, అమాత్యుఁడు విన్నవించుచున్నాఁడు: "ఏలినవారియాజ్ఞను నెఱవేర్చితి" మని. వీరుగో మఱి హరదత్తగణదాసులు.

తే. అభినయాచార్యు లిరువు రన్యోన్యజయము
వలచి నీసమ్ముఖమునకు వచ్చినారు,
భావములు తామె మేనులఁ బరఁగఁ దాల్చి
సరగ సాక్షాత్కరించెడు చంద మొప్ప. ౧౦

రాజు.—ప్రవేశపెట్టుము వారిని.

కంచు.—దేవర యాజ్ఞ. [అని నిష్క్రమించి అయిరువురతో ప్రవేశించి] ఇటు ఇటు రండి మీరు.

హరదత్తుఁడు.—(రాజు నవలోకించి) అహో! దురాసదము గదా రాజతేజము!

తే. అపరిచితుఁడును గాఁడు కాఁ డరుచిరుఁడును,
అయిన నీతని డాయంగ నగును భీతి;
అంబునిధివోలె నెప్పటియతఁడె యితఁడు,
నాకనులకు నజస్రంబు నవనవుండు. ౧౧

గణదాసుఁడు.—గొప్పదిగదా పురుషరూపముం బొందినయీ జ్యోతి! అట్లే సుమా.

తే. ద్వారపాలునియనుమతి వడసి చొచ్చి
గద్దె దఱియునతనివెంటఁ గదియునేను
చూడ్కి వెనునెట్టు నీతని తేజ గమిచేత
వచనమునమునఁ గాక వెండియు వారితుఁడను. ౧౨

కంచుకి.—వీరుగో దేవరవారు. దగ్గఱుఁడు మీరు.

ఇరువురు.—(సమీపించి) జయము జయము ఏలినవారికి.

రాజు.—స్వాగతము మీ కిరువురకు. (పరిజనముకంకెఁ జూచి) ఆర్యులకు ఆసనములు.

[ఇరువురుం బరిజనులు తెచ్చినయాసనములయందు కూర్చుందురు.

రాజు.—ఏమి యిది! శిష్యులకు నేర్పవలసిన సమయములో ఒజ్జ లిరువురును ఒక్కట ఇటకు వచ్చితిరి?

గణ.—అవధారు. నేను దొడ్డగురువునొద్ద అభినయవిద్యను నేర్చితిని. శిష్యులకు నేర్పనుగూడ నేర్పితిని. దేవరకును దేవేరికిని అనుగ్రహభాజన మైయున్నాను.

రాజు.—చక్కఁగా ఎఱుఁగుదును. అటయిన నేమి?

గణ.—అట్టినన్ను ఈతఁడు ఈహారదత్తుఁడు తనపాదధూళికి కూడ సమానుఁడను కా నని గొప్పవారియెదుర నిందించినాఁడు.

హర.—దేవరా, ఇతఁడే నన్ను ముందు నిందించినవాఁడు: ఈయనకును నాకును సముద్రమునకును పడియకును ఎంతయంతరమో అంతయంతర మఁట. కావున, ఏలినవారు ఈయనను నన్నును శాస్త్రమందును దానిని నేర్పునేర్పునందును పరీక్షింపుదురుగాక. దేవరవారే మాయందు విశేషము తెలియఁగఁగల ప్రాశ్నికులు.

విదూ.—సమర్థమయిన ప్రతిజ్ఞ.

గణ.—ఉత్తమపక్షము. దేవరవారు అవధానముతో వినవలయును.

రాజు.—త్వరపడకుఁడు. ఈవిషయములో దేవి మాయందు పక్షపాతమును శంకించును. కావున పండితకౌశికితోఁ గూడినదేవిమ్రోలనే యీవ్యవహారము న్యాయ్యము.

విదూ.—నీవు చెప్పినది సరి.

ఆచార్యులు.—దేవరవారికి తోఁచినట్లు.

రాజు.—మౌద్గల్యుఁడా! ఈప్రస్తావమును నివేదించి దేవిని పండితకౌశికితోఁ గూడ ఇటకు విజయంచేయు మని ఆహ్వానము చేయుము.

కంచుకి.—ఏలినవారియాజ్ఞ. (అని నిష్క్రమించి పరివ్రాజిక యగుదేవితోడ ప్రవేశించి) ఇటు ఇటు దేవిగారు.

దేవి.—(పరివ్రాజికను చూచి) భగవతి, గణదాసహరదత్తుల యీయాటోపము నీకు ఏమిగా తోఁచున్నది!

పరివ్రాజిక.—నీపక్షము ఓడిపోవు నని తెలుపకుము. గణదాసుఁడు ఎదిరి కన్న తక్కువవాఁడు కాఁడు.

దేవి.—అది వాస్తవమే. అయినా, రాజావలంబము అతనికి ప్రధానత్వాన్ని కలిగిస్తుంది.

పరి.—దేవి, రాజ్ఞీశబ్దభాజనమును నిన్నుఁగూడ కొంచెము తలంపుము. చూడు.

ఆ. వెలఁగి తమ్మివిందు చేపట్టుకతమున
ననలుఁ డమిత తేజుఁ డగుట నిజము ;
మహిమ నొందఁ డోటు మిహికాంశుఁడును నల్ల
రాత్రి చేతఁ బరిగృహీతుఁ డగుట? ౧౩

విదూ.—వహవ్వా వహవ్వా! పీఠమర్దికని ముం దుంచుకొని వచ్చింది దేవి.

రాజు.—చూచుచున్నాను దేవేరిని. ఈరమణి—

క. మంగళమండిత యానీ
యంగన కౌశికిని గూడి యతివేషధరన్
సాంగను నాధ్యాత్మిక వి
ద్యాం గూడినమూర్తిసహిత త్రయి నా వెలుఁగున్. ౧౪

పరివ్రాజిక.—(సమీపించి) దేవా, విజయ మొందుదువుగాక.

రాజు.—భగవతీ, నమస్కారము.

పరి.—

ఆ. పతిని గమ్ము వర్షశత మిర్వురకు నిట్లు
ధారిణికిని భూతధారిణికిని,
సన్నుతలకు భూరిసారప్రసవలకు
మానఘనలకున్ సమక్షమలకు. ౧౫

దేవి.—ఆర్యపుత్రునికి జయ మగు గాక.

రాజు.—స్వాగతము దేవికి. (పరివ్రాజికను గాంచి) భగవతీ, కూర్చుండుము.

[అందఱును వారికి వారికిం దగినట్లు కూర్చుందురు.

రాజు.—భగవతీ, హరదత్తయ్యగారికిని గణదాసయ్యగారికిని విజ్ఞానవిషయములో ఒరయిక సంభవించినది. అందు నీవు పరీక్షకాధికారమును వహింపవలయును.

పరి.—(మందహాసముతో) ఏల నన్ను పరిహసించుట? పట్టణ ముండఁగా పల్లెలో నా రత్నపరీక్ష?

రాజు.—కాదు, అట్లనఁగూడదు, పండితకౌశికివిగదా నీవు. నేనును దేవియు వీరివిషయమున పక్షపాతము వహింతుము.

ఆచార్యులు.—దేవరవారు సరిగా సెలవిచ్చినారు. మధ్యస్థురాలు భగవతి మాయందు గుణదోషములను విడఁదీయుట సరి.

రాజు.—అటయిన మీవివాదమును ప్రస్తావింపుఁడు.

పరి.—దేవా, నాట్యశాస్త్రము క్రియాప్రధానము గదా. ఇట వాగ్వాదముచేత నేమి ప్రయోజనము?

రాజు.—దేవిచిత్త మెట్లో?

దేవి.—నన్నడుగుదువేని వీళ్ల యీవివాదమే నాకు రుచించకున్నది.

గణ.—దేవి నన్ను సమానవిద్యునిచేత అవమానము పొందవలసినవానినిగా తలంచుట తగదు.

విదూ.—కానీ చూతాము పొట్టేళ్లజగడాన్ని; ఊరక యెందుకు జీతాలివ్వడము?

దేవి.—నిశ్చయంగా నీవు కలహప్రియుడ వోయి.

విదూ.—అలా గాదు, కోపంచేయకు; ఒకదానితో ఒకటి పోరాడుతూవున్న మదపుటేనుగలలో ఒకటి ఓడిపోకుండా శాంతి యెక్కడిది?

రాజు.—మరి యీ యిరవుర స్వాంగ సౌష్ఠవాభినయమును భగవతి చూచియున్నదిగదా?

పరి.—చూచి యున్నాను.

రాజు.—మరి యిప్పుడు అంతకన్న వీరు ఏమి ప్రదర్శింపవలయును?

పరి.—అదే చెప్పఁగోరియున్నాను.

ఆ. ఒకఁడు నేర్చు నెంతయును బ్రశస్తంబుగా,
నొకఁడు నేర్పు నల్ల యుత్తమముగ;
నేర్చ నేర్ప నెవఁడు నెఱవాది యగు, వాని
నొజ్జలందు మొదల నునుపవలయు. ౧౬

విదూ.—విన్నారయ్యా ఒజ్జగార్లు భగవతిమాట? పిండికొద్ది రొట్టె:— వీ ళ్ల యుపదేశం చూస్తేనే తెల్సి చెప్తా తుని.

హార.—అది నాకు మిక్కిలి ప్రియము.

గణ.—దేవీ, వ్యవహార మిట్లున్నది.

దేవి.—ఒకవేళ శిష్యు మేధ చాలనిదై ఒజ్జ నేర్పినదాన్ని చెడగొట్టినట్టైతే, అదేమి ఒజ్జదోషమా?

రాజు.—దేవి, అట్లును సంభవించును; తెలివితక్కువ శిష్యును పరిగ్రహించుటచే ఒజ్జయందు తెలివిచాలమి ప్రకట మౌను గదా?

దేవి.—(స్వగతము) ఏమి చేయుదును! (గణదాసుం గాంచి, జనాంతికము) ఆర్యపుత్రునికి ఉత్సాహకారణమైన యీ కోరిక నెఱవేర్చకు. (ప్రకాశము) నిష్ప్రయోజన మైన యీ యారంభాన్ని మానవయ్యా.

విదూ.—దేవి చెప్పినమాట బాగా వుంది. ఓయిగణదాసుడా, సంగీతకోపదేశం ఆరంభిస్తూ, సరస్వతీనైవేద్యపు మోదకాలని హాయిగా తింటూ వుండక, తప్పకుండా ఓడడం కలిగే యీ వివాదంలో ఎందుకు ప్రవేశిస్తావు?

గణ.—నిజముగా ఇదే దేవిమాటలోని భావము. ఇప్పుడు అవసరప్రసక్తమైన యీమాటను వినుఁడు.

ఆ. ఆస్పదంబు గంటి నని వాదునకు లోఁగి,
    యొరులవలని నింద నోర్చుకొనుచు,
    బ్రదుకుకొఱకె యెఱుకఁ బచరించు నెవ్వాఁడు,
    వాని నెఱుకసరకు వణిజుఁ డంద్రు. ౧౭

దేవి.—నీశిష్య నీవద్ద నేర్వ నారంభించి కొంచెం దినాలే అయినవి. రూఢి పడని యుపదేశాన్ని పరీక్షకు చూపడం న్యాయం గాదు.

గణ.—కావుననే నానిర్బంధము.

దేవి.—అటయితే ఇద్దరున్ను భగవతికి ఉపదేశం చూపండి.

పరి.—దేవి, ఇది న్యాయ్యము గాదు. సర్వజ్ఞు లయినను ఒక్కరే నిర్ణయాధికారము నూనుట దోషావహ మగును.

దేవి.—(జనాంతికము) మూఢురాలా, పరివ్రాజికా, నేను మేలుకొనివున్నా, నన్ను నిద్రితురాలినిగా చేస్తున్నావు.

[అని పెడమొగ మిడును, రాజు దేవిని పరివ్రాజికకు చూపును.

పరి.—(చూచి)

ఆ. కలము లేక పెడమొగం బయ్యె దేలప్ర
యిందువదనరో, నిజేశుమీఁద ?
పతులపైఁ బ్రభుత్వవతు లయ్యు నిల్లాండ్రు
కినలు పూనుదురె యకారణముగ ? ౧౮

విదూ.—కారణం లే కేమి ? తనపక్షాన్ని రక్షించలేకపోవడమే కారణం. (గణదాసుని చూచి) భళీ ! కోపంమిష చేత దేవి నిన్ను రక్షించిందోయి. చక్కగా నేర్చినవారైనా ఎల్లవారున్నూ ఉపదేశం చూపడంలో నిపుణులుగా వుండరు.

గణ.—దేవి, వింటివా ? ఇట్లే లోకులు తలంతురు. కనుక ఇప్పుడు

ఆ. నాదుకళను, దాని నానేర్పు నేర్పును,
వాదమందు రూఢిపఱుచునాకు
నియ్య వే ననుజ్ఞ, యేను నీచేఁ బరి
త్యక్తుఁ డన యటంచుఁ దలఁపు దేవి.

[అని ఆసనమునుండి లేవ నుంకించును.

దేవి.—(స్వగతము) ఏమి గతి! (ప్రకాశము) ఒజ్జగారికి శిష్యురాలిమీద సర్వస్వాతంత్ర్యమున్నూ కలదు.

గణ.—చాలసేపు నిష్కారణముగా శంకితుఁడ నయితిని. (రాజుం గాంచి) దేవిగారు అనుజ్ఞ యొసంగినారు. ఏలినవారు ఆనతీవలయును - ఏవస్తువున నా నేర్పిన యభినయమును ఆడింపు మనియెదరు ?

రాజు.—భగవతి యాదేశించుదానియందు.

పరి.—దేవిమనస్సులో ఏమో యున్నది. కావున శంకాకులితనై యున్నాను.

దేవి.—శంక మాని పలుకు. ఏమైనా, నాపరిజనంమీద నాకు ప్రభుత్వం తప్పదు గదా.

రాజు.—నామీఁదనుగూడ నని వచింపుము.

దేవి.—భగవతి, ఇప్పుడు చెప్పు.

పరి.—దేవా, శర్మిష్ఠ రచించినట్టిది నాలుగుపాదములు గలది. ఛలిత మను నాట్యము అభినయించుటకు కష్టమని చెప్పుదురు. ఆ యొకనాట్యమందే యీ

యిరువురయుపదేశమును చూతము. అంతట ఇరువురయుపదేశమందును గల తారతమ్యము నిశ్చయముగా తెలియును.

ఆచార్యులు.—భగవతి ఆజ్ఞాపించినట్లు చేయఁదగును.

విదూ.—అలాగైతే ఉభయవర్గాలున్ను ప్రేక్షాగృహంలో సంగీతకసంవిధానం చేసి ఏలినవారికి దూతని పంపండి. పోనీ దూతెందుకు లే, మద్దెళనాదమే మమ్మల్ని లేపుతుంది.

హర.—అట్లే చేసెదము. [అని లేచును.

[గణదాసుఁడు దేవిని చూచును.

దేవి.—ఆర్యునివిజయానికి నేను ఎంతమాత్రమూ ప్రతికూలను కాను.

[ఆచార్యులు ఇరువురును తరలుదురు.

పరి.—ఒజ్జలు, ఇటు చూడుఁడు.

ఇరువురు—(వెనుకకు మరలి) ఇదిగో ఉన్నాము.

పరి.—నిర్ణయాధికారములో చెప్పుచున్నాను - ఎల్లయవయవములసొంపును స్పష్టముగా తెలియునట్లుగా, కొలఁదిపాటి నేపథ్యముతోనే, పాత్రములను ప్రవేశపెట్టవలయును.

ఆచార్యులు.—ఇది మాకు హెచ్చరింపనక్కఱలేదు. [అని నిష్క్రమింతురు.

దేవి.—(రాజును చూచి) ఆర్యపుత్రునికి రాచకార్యములలో ఇటువంటి ఉపాయనిపుణత వుంటే అది చాలా మేలుగా వుండును.

రాజు.—

ఆ. ఒండువగను గొనకుమో మనస్విని, యిది
నాదుపన్నకంబు గాదు సుమ్ము;
కానమో సదా సమానవిద్యులు పర
స్పరయశమున దొసఁగు పట్టుచుంట? ౨౦

[నేపథ్యమున మద్దెళధ్వని. అందఱు చెవి యొగ్గుదురు.

పరి.—ఆహా! సంగీతకము ప్రవర్తిల్లుచున్నది! అదిగో—

ఆ. అభ్రనాదశంక నట్టు లెత్తి నెమళ్లు
లనురసింపు మురజమున జనించి

మధ్యమస్వరోత్థ మాయూరి మార్జన
మదిని సొగియఁ జేయు మంజుఘోష, ౨౧

రాజు.—దేవీ, సామాజికుల మవుదము.

దేవి.—(స్వగతము) అహో! ఏమి దుండగము ఆర్యపుత్రునిది!

[అందఱు లేతురు.

విదూ.—(అపవారించి) వయస్యుఁడా, నింపాదిగా నడువు, దేవిగారు బెడిసి పొయ్యేని.

రాజు.—

క. ధీరతఁ బూనినయేనిన్
మారజనిస్వనము నన్ను మఱి వడిగొల్పున్,
చేరువ సిద్ధిని గను స్వామ
నోరథ మటు నన్నుఁ బిలుచు నుడికార మనన్ ౨౨

[అందఱు నిష్క్రమింతురు.

ప్రథమాంకము సమాప్తము.

ద్వితీయాంకము.

[అంతట సంగీతరచన అయి యుండఁగా, ఆసనస్థుఁడు సవయస్యుఁడు రాజును, ధారిణియు, పరివ్రాజికయు, విభవంబున పరివారంబును ప్రవేశింతురు.]

రాజు.—భగవతీ, పూజ్యు లయిన యీయొజ్జ లిద్దఱిలో వీరి ప్రయోగమును ముందుగా చూతము?

పరి.—జ్ఞానవృద్ధత్వము ఇరువురకు సమాన మయినను వయోధికత్వముచేత గణదాసుఁడే నిశ్చయముగా పురస్కారమునకుం దగినవాఁడు.

రాజు.—ఆర్య, మౌద్గల్యుఁడా, ఇట్లని అయ్యగార్లకు ఇరువురకుం దెలిపి, నీవు నీపనిని చూచుకొమ్ము.

కంచుకి.—ఏలినవారి యాజ్ఞ. [అని నిష్క్రమించును.

గణ.—(ప్రవేశించి) దేవా, శర్మిష్ఠ రచించినది లయమధ్య చతుష్పద కలదు; దాని ప్రయోగమును చతుష్పదవస్తుకమును ఏకాగ్రచిత్తముతో దేవర చిత్తగింపఁదగును.

రాజు.—ఒజ్జమీఁది గౌరవముచేత అవహితుఁడను.

[గణ. నిష్క్రమించును.

రాజు.—(జనాంతికము) వయస్యా!

ఆ. వేషగృహమునందు వెలుఁగుచంద్రాస్యను
గాంచ నెలయు నాదు కన్నుదోయి
తడవు సైఁపలేక తాలిమి వెలి గాఁగఁ
దెరను దొలఁగఁ ద్రోయఁ దివురుఁ బోలె. ౧

విదూ.—(అపవారించి) ఓయి, కన్నులతేనె ఎదుట ఉన్నది. తేనెటీగ కూడా చెంతనే ఉంది. కనక జాగ్రత్తగా చూడు.

[అంతట ఆచార్యుఁడు సరిచూచుకొనుచున్న యంగసౌష్ఠవము కలది మాళవిక ప్రవేశించును.]

విదూ.—(జనాంతికము) ప్రతిమలో చూచినంతకంటె యీమె సౌందర్యం తక్కువ కాదు గదా.

రాజు.—(జనాంతికము) వయస్యుఁడా!

క. చెలిఁ జిత్తరువునఁ గనుచోఁ
దలపోసితి నట్టిసౌరు తలకొన దనుచున్ ;
దలఁచెద నిప్పుడు శిల్పికిఁ
జెలి వ్రాసెడువేళ బుద్ధి చెదరె నటంచున్

గణ.—అమ్మాయీ, భయము మాని, సత్త్వమూని, యుండుము.

రాజు.—అహో! ఎల్ల యవయవములందును అనురూపము నిర్దోషము!

ఎట్లన—

సీ. అక్షులు వాలారు, లాస్యంబు శారద
రాకా శశి ప్రభా రాజితంబు,
బాహుయుగ్మం బంసభాగంబుల నతంబు,
చిక్కఁదనము మీఱె యక్కు ఱొమ్మయు,
స్తనములు నిబిడోన్నతంబులు, పార్శ్వముల్
మెఱుఁగు వెట్టినవి నా మెఱుఁగు లీను,
తేఁగాను పిడికిట డాఁగుమూఁతల నాడుఁ,
బిఱఁదిచే జఘనంబు బిరుదశాలి,
తే. అంగుళుల వంపుఁదనముచే నతిశయముగఁ
బదయుగము సోయగంపుసంపద వహించె;
నెట్టి చందంబు మదిఁ గోరు నట్టివొజ్జ,
యట్టి తీరైన దహహా యీయబలవపువు. 3

మాళవిక.—(ఉపవహనము చేసి చతుష్పదవస్తువును పాడును.)

(గేయము)

1. వల్లభుండు దుర్లభుఁడు సుమా;
ఉల్లమ, నా నిపయి యాస నుజ్జగింపుమా; ||వల్ల||
2. ఔర! యేటి కదరు చున్నది!
వారక నా కంటిచివర వామకం బిది! ||ఔర||
3. ఎట్టకేనిఁ గంటి నీతని;
ఎట్టు వెండి కనఁగ లుగునో యెఱుఁగ నైతిని; ||ఎట్ట||
4. పరుల చేతఁ బడిన దానరా;
సరసుఁడ నిను వలచి తినిర; సామి, యేలరా. ||పరు||

[అని యథారస మభినయించును.

విదూ.—(జనాంతికము) వయస్యా, ఈచతుష్పదవస్తువుమిషగా చేసుని ఈమె తనను నీకు అర్పించుకొన్నట్టుంది సుమా.

రాజు.—(జనాంతికము) వయస్యా, నాకును అట్లే తోఁచినది. [illegible]

ఉ. 'ఏలుము సామి, నిన్నలచు నీలువుకత్తెను నన్ను'టంచు నా
బాల యురంబు దాఁకికొని పాటకుఁ దో డభినీతి సల్పుచోఁ,
జాలిని దెల్ప దారి కనుపట్టమి ధారిణి చెంత నుంటచేఁ,
బోలఁగ నన్ను వేఁడుకొనఁ బోలును భావికకైతవంబునన్ ౪

[మాళవిక గీతాంతమున నిష్క్రమింప యత్నించును.

విదూ.—ఏమమ్మా, ఉండు, వరసలో ఒకవిశేషం మఱచిపోయినారు. దాన్ని నే నడుగుతాను.

గణ.—అమ్మాయీ, నిలువు. ఉపదేశము నిర్దోష మని నిరూపించి వెళ్లు.

[మాళవిక మరలి నిలిచినది.

రాజు.—(ఆత్మగతము) అహో! ఒక్కొక్క యవస్థయందును సౌందర్యమునకు ఒక్కొక్క శోభావిశేషము కలుగును. ఎట్లనః—

సీ. మణివలయంబులు మనికట్టుమీఁదను
నిశ్చలతం జెంది నెలవుకొనఁగ,
దాఁకేలిని నితంబతటమునఁ గీలించి,
లాఁతికేలిఁ బ్రియంగులతికఁబోలె
జాఱంగ విడిచినచాడ్పున నిడికొని,
యడుగునంగుటమున నంతనంత
విరులను మీటుచు, వెలఁదుక నెలకట్టు
పయిని మెఱుఁగుఁజూడ్కిఁ బాదుకొల్పి,
తే. నిలువునామేను తిన్ననై నెగడుచుండ,
నిలిచి యున్నయీతీరు నా నేత్రములకు
నర్తనము సేఁతయందలి నలువుకన్నఁ
బందు వొసఁగుచున్నది! భాగ్య మహహా!

దేవి.—ఏమి! గౌతమునిమాట కూడా మీరు సరకుచేయరమా!

గణ.—దేవి, అట్లు గాదు. దేవరమూలముగా గౌతమునికిఁ గూడ సూక్ష్మదృష్టి యలవడఁగలదు. చూడు.

క. విందుని సాంగత్యంబున
మందుఁడు నగు మంచిబుద్ధిమంతుండ యగుఁ గా,
ఇందుపు గింజ బొందుమునుం
బొంది కలుషజలము తేటఁ బొందెడు మాడ్కిన్

(విదూషకుం గాంచి) అయ్యా అడుగ్గందలఁచినదానిని వినెదము.

విదూ.—(గణదాసుం గాంచి) ముందుగా పరీక్షకురాలిని అడుగు. నేను కనిపట్టిన లోపాన్ని తర్వాత చెప్తాను.

గణ.—భగవతి, గుణమో దోషమో నీవు చూచినది చూచినట్లు చెప్పుము.

పరి.—అంతయు శాస్త్రముప్రకారమున్నది. దోషమేమియు లేదు. ఎట్లన—

సీ. వావిరి వచనగర్భంబులై యంగముల్
సూచించె నర్థంపుఁజొప్పు సరిగ,
అడుగుల నుంచెడు హరువులో నెంతయు
లయయును సరిఁగూడె లలితముగను,
ఆయారసంబుల యభినయంబులయందుఁ
దన్మయత్వం బద్భుతంబు గొలిపె,
శాఖా సముద్భూత సన్నుతాభినయంబు
వరసౌకుమార్య వైభవము నొందె,
తే. అందులవికల్పముల నాడునవసరమున
భావ మెడలించె విషయంబువలననుండి
భావమును, రక్తిమాత్ర మెప్పటివితాన
వఱలె విశ్రాంతిదనుక ననంధ్యవృత్తి. ౭

గణ.—ఏలినవారియభిప్రాయ మేమో?

రాజు.—మాకు ఇప్పుడు స్వపక్షము మీఁద అభిమానము సడలిపోయినది.

గణ.—ఇప్పుడు నట్టువొజ్ఞనయితిని.

క. బంగా రగ్నులలో బలె
నంగా నుపదేశ మేది యశ్యామలత వా

సంగడిని, దానిఁ బండితు
లంగీకరణం బొనర్తు రమలం బనుచున్. ౮

దేవి.—సంతోషము. పరీక్షకులు మెచ్చుటచేత ఆర్యుడు మిక్కిలి వర్ధిల్లుచున్నాడు.

గణ.—దేవిగారి యనుగ్రహము నాకు వృద్ధిహేతువు. (విదూషకునిఁ గాంచి) గౌతమయ్యా, ఇప్పుడు చెప్పవయ్యా, నీమనస్సులో నున్నదానిని.

విదూ.—తొలిమాటు ఉపదేశం చూపించేటప్పుడు ఆదిలో బ్రాహ్మణపూజ చేయవలసివుండెను. దాన్ని మీరు మరచిపోయినారు.

పరి.—అహో! ప్రయోగంపు గుట్టెఱింగినప్రశ్న !

[అందఱును పకపక నవ్వుదురు. మాళవిక చిఱునవ్వు నవ్వును.

రాజు.—(ఆత్మగతము) నాకన్ను తనవిషయమునుండి సారమును జవురుకొన్నది. ఎట్లనఁగా, ఈ కంటికి—

ఆ. ఇంచుకంత గానిపించుపల్వరుసతో
నవ్వు దేఱు విపులనయన మోము
లక్ష్యమయ్యె సామి లక్ష్య కింజల్కమై
విరియుచున్న తమ్మి విరియుఁ బోలె.

గణ.—ఓయి మహాబ్రాహ్మణుఁడా, ఇది తొలుతటి రంగపూజ కాదుగదా. అగుచేని, అర్చనీయుని నిన్ను ఎట్లు అర్చింపకుందుము.

విదూ.—ఇదే! నేను తెలివిమాలిన వానకోయిలలాగ వట్టిఉరుముమబ్బులోడి అంతరిక్షాన నీరుత్రాగుతా నని ఆశపడితిని.

పరి.—అట్లే.

విదూ.—అటయితే మరి మూఢజాతికి పండితుల సంతోషమే ప్రమాణం గదా. భగవతి యీప్రయోగం చక్కగా వుం దని చెప్పినందున, ఇదుగో ఈ బహుమానం యిస్తాను. [అని రాజుచేతినుండి కడియమును లాగును.

దేవి.—ఉండుఉండు. నేర్పులో వాసి ఎఱుగకుండా నీవు ఎందు కని అభరణమిస్తావు?

విదూ.—ఎందు కంటావా? మరి వొకరిదిగదా అని.

దేవి.—(ఆచార్యుని చూచి) అయ్యా, గణదాసయ్యా, మరి శిష్యురాలు ఉపదేశం చూపడం అయిపోయింది.

గణ.—అమ్మాయీ ఇప్పుడు తిరుగుము.

[మాళవిక ఒజ్జతోఁగూడ నిష్క్రమించును.

విదూ.—(రాజును జూచి జనాంతికము) నిన్ను సేవించడానికి నాకుగల తెలివంతా యింతే.

రాజు.—పరిమితి పెట్టకు, పరిమితి పెట్టకు. ఏలన నిప్పుడు,

తే. ఇందువదనను దెరచీర యొడయఁ జేత
నాకుఁ గనుదోయి భాగ్యంబు నష్ట మగుట,
స్వాంతమునఁ బెనుఁబందువు శాంత మగుట,
ముదము వచ్చెడు ద్వారంబు మూఁతపడుట. ౧౦

విదూ.—భళీ! దరిద్రరోగిలాగ నీవు వైద్యుడే ధర్మానికి మందు తెచ్చియియ్య వలె నని ఆశపడుతూ వున్నావు.

హరదత్తుఁడు.—(ప్రవేశించి) దేవరా, నాయుపదేశమును చిత్తగించుటకు ఇప్పుడు ప్రసాదింపవలయును.

రాజు.—(ఆత్మగతము) దర్శనప్రయోజనము నాకు సమాప్త మయినది. (దాక్షిణ్య మవలంబించి, ప్రకాశము) హరదత్తుఁడా, మేమును మిక్కిలి కోరుచునే యున్నాము.

హర.—అనుగృహీతుఁడను.

[నేపథ్యమున]

వైతాళికుఁడు.—దేవరవారికి విజయమగుఁగాక, సూర్యుఁడు మింటినడిమికి ఎక్కియున్నాఁడు. అటు గావున నే—

(స్రగ్ధర)

బావి స్నానోద్భు నంచల్ బడలిక నళినీపత్రిసంఛాయలందుఁ,
వుఁ వీడుఁ స్వామిఁ మేడలగోణిగల వేంద్రంబుచేఁ బావురంబుల్,
త్రావన్బిందూత్కరంబు న్దగ నెమలి భ్రమద్వారియంత్రంబుఁ జేరుఁ,
వేవెల్గుల్ నిండఁ బ్రొద్దుఁ నిఖిలగుణముఁలఁ నిండునీయట్లు వెల్గుఁ. ౧౧

విదూ.—అయ్యో! అయ్యో! ప్రభువుకు స్నానభోజనవేళ అయింది. తగినవేళ దాటిన క్లైతే మంచిది కా దని వైద్యులు చెప్తారు. ఏమంటావయ్యా హరదత్తుడా?

హార.—ఇఁక, ఏమి చెప్పుటకేని అవకాశ మెక్కడిది?

రాజు.—(హారదత్తునిఁ గాంచి) అట్లయిన నీయుపదేశమును రేపు చూచెదము. నీవు విశ్రాంతి పొందుము.

హార.—ఏలినవారి యాజ్ఞ. [అని నిష్క్రమించును.

దేవి.—ఆర్యపుత్రుఁడు మాధ్యాహ్నికవిధిని నిర్వర్తించును గాక.

విదూ.—దేవి, విశేషించి పానభోజనం త్వరపర్చు.

పరి.—(లేచి) దేవా, నీకు జయ మగుఁగాక.

[అని పరిజనముతోను దేవితోను కూడ నిష్క్రమించును.

విదూ.—ఏమనొయ్యా, రూపంలో మాత్రమే గాక, శిల్పంలో కూడా అద్వితీయురాలు మాళవిక!

రాజు.—వయస్యుఁడా,

క. భామకు నిసర్గసుందరి
గా మంజుల శిల్పమర్మములవఱుచుటచేఁ
దామరచూలి యొనర్చెఁ
గాముని కీ విషాక్త మయినకాండోత్తమముఁ. ౧౨

వే యేల? ఇఁక నాప్రాణములు నీచేతిలో నున్నవి.

విదూ.—నాప్రాణాలున్ను నీచేతిలో వున్నవి. నాకడుపు తీవ్రంగా అంగడిపెనంలాగ కాలిపోతూవుంది.

రాజు.—నీవును మిత్రార్థము ఇట్లే త్వరపడవలయును.

విదూ.—క్షణం గ్రహించితిని. కాని మొయిలువరుస యడ్డపడ్డ వెన్నెలలాగ మాళవిక పరాధీనదర్శనగా వుంది. నీవంటేనో కసాయిదుకాణంమీద తిరుగుతున్న గద్దలాగ ఆమిషలుబ్ధుడవున్ను పిరికివాడవున్ను. అందువల్ల అనాతురుడవుగా కార్యసిద్ధిని ఎదురుచూస్తూ వుంటే బాగా వుంటుంది.

రాజు.—అనాతురుఁడ నెట్లు కాఁగలను? ఏల యన—

క. సకలాంతఃపుర వనితా
వికసద్వ్యాపారములకు విముఖం బగు నా
సకలానురాగమున కా
యకలంకేందుముఖి యొకతె యాస్పద మయ్యెఁ. ౧౩

[అందఱు నిష్క్రమింతురు.

ద్వితీయాంకము సమాప్తము.

ద్వితీయ తృతీయాంకముల నడుమ ప్రవేశకము.

[అంతట పరివ్రాజికా పరిచారిక ప్రవేశించును.]

పరిచారిక.—నన్ను భగవతి ఆజ్ఞాపించింది. ఏమనంటే—"ఒసే పరభృతికా, ఏలినవారికి చేకానుక ఇయ్యడానికి మాదీఫలాన్ని ఒకదాన్ని తీసుకొనిరావే" అని. అందుకోసం అంతఃపురపు వుద్యానపాలికని మధుకరికని వెతుకుతూ వున్నాను. (పరిక్రమించియు, చూచియు) ఇదుగో మధుకరిక, బంగార పశోకాన్ని చూస్తూ వున్నది. దీనికాడికి వెళ్తాను.

[అంతట ఉద్యానపాలిక ప్రవేశించును.]

పరభృతిక.—(సమీపించి) మధుకరికా, నీకు ఈ వుద్యానపాలనపుపని సుఖంగా వుందా?

మధుకరి.—ఓహో! పరభృతిక! సఖి, నీకు స్వాగతం.

పర.—ఒసే, భగవతి ఆజ్ఞాపించింది.—"చేకానుక ఏమీ లేకుండా మా బోంట్లు ఏలినవారిని దర్శనం చెయ్యడం మర్యాదగాదు. అందుకోసం మాదీఫలంతో దర్శించడానికి కోరుతూవున్నాను" అని.

మధు.—ఒసే, దగ్గరనే వుందిలేవే మాదీఫలం. మఱి చెప్పు. ఒకరితో ఒకరు ఒరుసుకొంటూవున్న ఆ నాట్యపొజ్జల యిద్దరి ఉపదేశాలు చూచి భగవతి యెవరిని అధికుడని చెప్పింది?

పర.—ఇద్దరున్నూ శాస్త్రంలోనూ గట్టివాళ్లే, నేర్పడంలోనూ గట్టివాళ్లే, అయినప్పటికీ శిష్యురాలిగుణాతిశయంచేత గణదాసుడి ఉపదేశమే అతణ్ని అధికుణ్నిగా చేసింది.

మధు.—మరి మాళవికనిగురించి అల్ల ఆ సంగతి లోకులు యేమనుకొంటూ వున్నారు?

పర.—రాజు దానిమీద విపరీతంగా మరులుపడివున్నాడు. కేవలం ధారిణీదేవి చిత్తాన్ని కాపాడుకొంటూ తనప్రభుత్వాన్ని చూపకుండా వున్నాడు. మఱి, మాళవిక కూడా యీదినాలలో, రాత్రింతా కొప్పులో పెట్టుకొని తీసివేసిన జాజిదండలాగ, వసివాళ్లువాడుతూ వుంది. అటుపైన నాకు తెలియదు. నన్ను పంపించు.

మధు.—ఇదుగో ఈకొమ్మలో వేలాడుతూవుంది. మాదీఫలం, తీసుకో.

పర.—(నాట్యముచే గ్రహించి) ఒసే, నీవున్నూ ఇంతకన్న మనోహరమయిన దాన్ని సాధుజన శుశ్రూషా ఫలాన్ని పొందు. [అని తరలినది.

మధు.—సఖీ, ఉద్ధరం కలిశే వచ్చా. చేసున్నా, ఈబంగారపుశోకం ఎన్నాళ్లకు పూయకుండా వుంది, దీనికి దోహదం చేయించమని దేవిగారికి విన్నవించడానికి వస్తా.

సమా.—మంచిదే. అది నీ పని గదా. [అని నిష్క్రమింతురు.

ప్రవేశకము సమాప్తము.

తృతీయాంకము.

[అంతట కామయమానావస్థుఁడు రాజు విదూషకునితో ప్రవేశించును.]

రాజు.—(తన్నుఁ జూచుకొని)

మ. దఁగుతాలింగసభాగ్య మబ్బమిఁ గృశత్వం బొందెడుం గాత్ర మై,
నయనం బశ్రులనించుఁ గాత కృశమైన న్గాంత గన్పట్టమిన్, ౧
ప్రియు నిన్నాయదు డెందమా నిముసముల్ బిట్టుత్కరంగాత్మి, యు
త్కయ నిర్వాణమ వయ్యె నీ వనయముల్ గ్రాఁగం గతం బేమొకో!

విదూ.—వయస్యా, తాలిమి నీవు మానకు. పలవింపకు. ఆమాళవికమ్మగారి నెచ్చెలిని వకుళావలికని నేను చూచాను. నీవు చెప్పిపంపిన సమాచారాన్ని చెప్పినాను.

రాజు.—అందుల కేమన్నది?

విదూ.—"భర్తవారితో విన్నపం చెయ్యి. నాకు ఈపని పెట్టినందుకు నేను ఎంతో కృతజ్ఞురాలిని. కాని, మరి, ఇప్పుడు ఆదీనురాలిని రాణీగారు మనపటికంటె జాగర్తగా నాగుబాము కాపాడుతూవుండే మణిలాగ కాపాడుతూ వున్నారు. అందువల్ల ఎంతమాత్రమూ దగ్గిరికి వెళ్లడానికి వల్లపడకుండా వున్నది. అయినా యత్నిస్తా." అని.

రాజు.—ఓభగవంతుఁడా, చిత్తభవుఁడా, ప్రతిబంధవంతము లైన వస్తువుల మీఁద నామనస్సును నాటించి, యిఁక ఇంచుకైనా పయినను ఆఁగకేనియట్లుగా ప్రహరించుచున్నావు! (ఆశ్చర్యముతో)

ఆ. హృదయమును మథించు నీ వాఁడి నో వేఁడ!
కోమలమ్ము నీదు కోల యెడ!

మృదువు వదనుకన్నఁ బట నన్ను సామెత
నీచరిత వనంగ, నిక్క మయ్యె. ౨

విదూ.—అయ్యా, నామాట విను. ఆకార్యాన్ని సాధించడానికి నేను ఉపాయం ప్రయోగించి వున్నాను. కనుక నీవు గుండెదిటవు చేసుకొని వుండు.

రాజు.—నామన స్సెపా ఉచితమైన పనులమీఁదికి పోతున్నది. మఱి యీ దినశేషమంతయు ఎక్కడ ఎట్లు గడపుదును ?

విదూ.—నిన్ను ఇప్పుడే ఇరావతి వసంతపురాకడ సూచించేవాటిన్ని రెమ్మ అశోకపు మొగ్గలని కానికపంపి వసంతం ఇప్పుడే వచ్చిందనే మిష చేత నిపుణిక ద్వారా చెప్పుకొని వుండలేదా ? "ఆర్యపుత్రునితోగూడా ఉయ్యాల యొక్క వుత్సవం అనుభవించ గోరుతున్నాను," అని. నీవున్ను అందుకు అంగీకరించావు. కనుక ప్రమదవనానికి వెళ్దాం రా.

రాజు.—ఇప్పుడది సరిపడదు.

విదూ.—ఎందుచేత ?

రాజు.—వయస్యుఁడా, స్త్రీలు స్వభావనిపుణలు. తన్ను నేను లాలనచేయుచున్నను నీసఖి నామనస్సు మఱియొకతెమీఁద తగుల్కొనియున్న దని కనిపట్టకుండునా ? కావున నాకుఁ దోఁచున దే మనఁగా—

ఆ. ప్రణయభంగ మేని పచరింపఁ నగుఁ గాని
భంగకారణములు బహుళ మగుటఁ,
దొంటి కెచ్చినను జదురు గాదు లాలన
భావ మెడల మానవతులయెడల. 3

విదూ.—ఈప్రకారంగా రాణివాసాలమీది దాక్షిణ్యాన్ని ఒక్కమాటుగా వెనక్కి నెట్టివేయడం నీకు సరిగాదు.

రాజు.—(ఆలోచించి) అటయినపక్షమున ప్రమదవనమునకే దారి చూపుము.

విదూ.—ఇటురమ్ము, ఇటురమ్ము.

[ఇరువురును పరిక్రమింతురు.

విదూ.—ఇదుగోనయ్యా ప్రమదవనం, గాలికి ఆడుతూవున్న ఆకు వేళ్లతో నిన్ను త్వరగా లోపలికి రమ్మని సన్న చేస్తూవున్నట్టు అవుపడుతూవుంది.

రాజు.—(స్పర్శసుఖము నభినయించి) గొప్పపుట్టుక కలవాఁడు సుమా వసంతుఁడు; వయస్యా, చూడుము.

ఉ. ఆమని జాలిమైఁ జెవుల కామెత యా మదకోకిలధ్వనిన్
'గామరుజన్ సహింతువె సఖా' యని నన్ననుయుక్తి సల్పుచున్,
మామిడిపూలచే వలుచ మారుతమున్ నెఱతాఁకుఁజల్వతో
నామెయి దక్షిణంపుఁగయి నా నిడి తా నిముఱన్ బలే యిటన్. ౮

విదూ.—రా మరి, లోన ప్రవేశిస్తే హాయిగా వుంటుంది.

[ఇరువురును ప్రవేశింతురు.

విదూ.—వయస్యుడా, హెచ్చరికతో కనుపెట్టు. ఇదుగో నిన్ను 'కలపించడానికి ప్రమదవనలక్ష్మి ఎలజవ్వనుల యలంకరాన్ని అవమానపరిచే వసంతపుష్పాలంకారాన్ని ధరించింది.

రాజు.—వింతపడుచు మెచ్చుచున్నాను.

(స్రగ్ధర)

కంకేళ్యుత్ఫుల్లపుష్పాతుయరుచి తెగడున్ గమ్మకెమ్మోవిలాతున్, గ
జంకించున్ గండపత్రచ్ఛవిని గురవముల్ శ్యామగౌరారుణంబుల్,
సంకోచం బూన్చు భృంగాంజనము తిలకపుష్పంబు కస్తూరిబొట్టున్,
శంకింతున్ మాధవశ్రీ సకులవదనభూషన్ సధిక్కార యంచున్.

[ఇరువురును ఉద్యానశోభను నిరూపింతురు.

[అంతట విరహోత్కంఠిత మాళవిక ప్రవేశించును.]

మాళ.—ఓనిని చిత్త మెఱగక వలచినందుకు నాయెడలనే నేను లజ్జపడుతూ వున్నానే, మఱి నాప్రాణసఖులతో ఈగుట్టు చెప్పుకోవడానికి నాకు గుండె నిబ్బరం యెక్కడిది? ప్రతిక్రియ లేని యీనొప్పి వారికి ఎంతకాలం మన్మథుడు నన్ను అగ్గంచేస్తాడో ఎఱగనే! (కొన్ని యడుగులు నడచి) ఎక్కడికి నేను తరలితిని? (ఆలోచించుకొని) ఆ! జ్ఞాపకం వచ్చింది! దేవి అనతిచ్చిందిగదా "గౌతముడి కుచేష్ట చేత ఉయ్యాలనుంచి జాఱిపడినందున నాయడుగులో గొప్పిపట్టుకొన్నది. అందువల్ల బంగారపు అశోకానికి దోహదాన్ని నీవు నెఱవేర్చు. అది గనక అయిదుదినాలలోపల పువ్వు చూపెనా, అంతట నేను (అని నడుమ నిట్టూర్పు విగిడించి) నీకు కోరిక తీరే పసదనం ఇస్తాను." అని. కనుక ముందుగా ఆపనియెక్కడో, అక్కడికి వెళ్తాను. నాకంటనే నాచరణాలంకారం చేతపట్టుకొని వకుళావళిక వచ్చేలోపల గడియసేపు జంకు లేకుండా విలపిస్తూ వుంటాను. [అని పరిక్రమించును.

విదూ.—(చూచి) భళీ! భళీ? వహవ్వా వహవ్వా! యిదుగో సారాయి తాగి మొగం మొత్తిన వాడికి చక్కెర దొరికింది!

రాజు.—అహా! ఏమి యిది?

విదూ.—ఇదుగో యీమె మాళవిక అంత యెక్కువగాని వేషంతో విరహార్తురాలుగా ఒంటరిగా సమీపాననే వున్నది.

రాజు.—(సంతోషముతో) ఏమీ? మాళవికయా?

విదూ.—అవును.

రాజు.—ఇప్పుడు ప్రాణమును నిలుపుకొనుట శక్యము.

తే. నీవలన విని చెలి చెంతనే కల దని
యాఱడిల్లితి నెదలోని యుల్క దీఱ,
బెగ్గురురుతంబుచేఁ దరువృత నెఱింగి
ధునిని దృష్ణాతురుండగు పాంథుండువోలె. ౬

మఱి ఎక్కడ ప్రాణేశ్వరి?

విదూ.—ఈమె చెట్ల చాలునడుమనుంచి వెడలి యిక్కడికే వస్తూ వున్నదని తోస్తున్నది.

రాజు.—వయస్యా, ఈ మహానుభావురాలిని చూచుచున్నాను.

క. అతివిపులము జఘనస్థలి,
నతిదీర్ఘము కన్నుదోయి, నవలగ్నముపం
దతికృశము, చన్నుఁగవయుం
దతి తుంగము, నాదు జీవ మదె యరుదెంచున్. ౭

వయస్యా, మునుపటికిని ఇప్పటికిని చాల మాఱినది యీ మానవతి. ఎట్లనఁగా—

క. శర కాండ పాండు గండయుఁ
బరిమిత భూషణయు బాల పరిశోభిల్లున్,
సురభి పరిణత పలాశరియు,
బరిమిత సుమయు నగు కుందవల్లియుఁ బోలెన్. ౮

విదూ.—ఈమెకున్నూ నీకువలెనే వలపువ్యాధి సోకిందనుకొంటాను.

రాజు.—స్నేహముచేత నట్లు తలంచెదవు.

మాళ.—ఇదే కుసుమాకర దోహదానికోసము ఆశపెట్టుకొని పూతతోడవు దాల్చక వున్న ఆ యశోకము ఉత్కంఠితురాలిని నన్ను పోలివున్నది. దట్టమయిన దీని చల్లని నీడలో రాతిపలకమీదే కూర్చుండి దుఃఖశాంతి చేసుకొంటూ వుంటాను.

విదూ.—విన్నావటోయి "ఉత్కంఠితురాలిని" అని ఆమె పలికినమాటని?

రాజు.—ఇంతమాత్రానికే నీయూహ సరి యని నేను తలంపను. ఏల యనఁగా.—

క. గోరఁటపుప్పొడివ్రాఢలు
పూరితములు నవకిసాల పుటముల తడిచేఁ
గారణము లేకయే మదిఁ
గోరిక లూరించు మలయకుధరానిలముల్.

[మాళవిక కూర్చుండును.

రాజు.—మనమును ఇచట తీవగుబురుచాటునుండి విందము.

విదూ.—అదుగో దూరాన ఇరావతిలాగ అగపడుతూ వుంది.

రాజు.—తమ్మితీఁగను గనుచున్న యేనుఁగు మొసలిని ఎన్నదుగదా.

[అని చూచుచు ఉండును.

మాళ.—హృదయమా, నెఱవేఱదారి లేనటువంటి యీకోరికని వదలు. ఎందుకు నన్ను ఆయాసపెడతావు!

[విదూషకుఁడు రాజును విలోకించును.

రాజు.—(ఆత్మగతము) ప్రేయసీ, అనురాగంపువక్రతం బరికింపుము.

తే. ఎవనికై విరాళి నెరియుదో చెప్పవు,
తత్త్వ మబ్బు మానునుఁ దర్కమునకు;
అట్లయినను దలఁతు నబ్జాక్షి నీ విట్లు
వనరు టెల్ల నన్నె వలచి యనుచు. ౧౦

విదూ.—ఇప్పుడే నీసంశయం తీరుతుందిపో. ఇదుగో, నీవు చెప్పి పంపిన ముదలవార్తను తీసుకొని వకుళావళిక ఈయేకాంతాన వచ్చివుంది సుమా.

రాజు.—మాప్రార్థనను స్మరించునా!

విదూ.—ఏమీ! ఈలంచెకూతురు ఘనమైన నీవార్తని మరిచిపోతుంది! నేను కూడా ఇప్పుడు మరవలేదే?

[అంతట చరణాలంకారము చేఁగొని వకుళావళిక ప్రవేశించును.]

వకుళావళిక.—సఖి, నీకు సుఖమా?

మాళ. — అమ్మో! వకుళావళిక! సఖి వకుళావళికా, నీకు స్వాగతం. కూర్చుండు.

వకు.—(కూర్చుండి) సఖి, నీవు ఇందుకు సంపూర్ణంగా యోగ్యురాల వని దేవిగారు నీకు ఈపని పెట్టినారు. ఒకకాలు నాకేసి చాపు; దానికి లత్తుకతో పారాణి పూసి అందె పెడతాను.

మాళ.— (స్వగతము) హృదయమా, ఈవిభవం వచ్చిం దని నీకు సుఖమెక్కడిది? దీన్ని ఏలాగ తప్పించుకోగలను? కానీ, ఇదే నాకు మృత్యుమండనం కాగలదు.

వకుళా.—ఏమి ఆలోచిస్తున్నావు! ఈబంగారపు అశోకపు పూతకోసము దేవి ఉవ్విళ్లూరుతున్న దిగదా.

రాజు.—ఏమి! అశోకదోహదము నిమిత్తమా ఈవ్యాపారము!

విదూ.—ఏమీ! కారణం లేకుండానే దేవి అంతఃపురాలంకారాన్ని ఈమెకి తొడిగిస్తుం దనుకున్నావా?

మాళ.—(పాదమును చాఁచి) సఖీ, ఈతప్పు క్షమించు.

వకు.—సఖీ, నాశరీరానవు కదా.

[నాట్యముచేత చరణసంస్కారము గావించును.

రాజు.—

క. పరికింపుము సఖ, సార్ద్రను
చరణాంత న్యస్త రాగచర్చారేఖల్,
హర దగ్ధ మనోజ తరు
స్ఫురి తాదిమ పల్లవ ప్రసూతిం బోలెన్. ౧౧

విదూ.—చరణానికి తగిన పనిని సుమా ఈమహానుభావురాలికి దేవి పెట్టినది.

రాజు.—చక్కఁగా చెప్పితివి వయస్యా.

ఉ. బాలిక యావకార్ద్రమును బాలకిసాలసరాగముల్ సఖి ౧౨
శ్రీలసితంబు నా పదముచేతను దాఁపవలంతి యుర్వరన్:
పూలకు వెల్తియైన తతిమొండి నశోకుని దోహదోత్కునిన్
హాళిఁ బదాహతిన్ దేర్చి బతిమాలెడు కాంతుని నార్ద్రిమింతునిన్.

విదూ.—ఈమె మెడఁ దప్పు గావించుటకు నోచియే వున్నావురే.

రాజు.—సిద్ధదర్శియైన బ్రాహ్మణునివచనమును పరిగ్రహించితిని.

[అంతట సారాయిచే కైపుకొన్నదై ఇరావతి
చేటితోఁగూడ ప్రవేశించును.]

ఇరావతి —ఒసే, నిపుణికా, తఱుచుగా, విందుము గదా. కైపు స్త్రీలకి విశేషాలంకార మని. ఆలోకవాదము సత్యమేనా?

నిపుణిక.— మొదట లోకవాదంగానే వుండినది. నేడు మఱి సత్యమే అయింది.

ఇరా.—వెయ్యాన పలకకు. దొరవారు ముందుగానే ఉయ్యాలయింటికి వెళ్లివున్నారని యిప్పుడు నీ కేలాగ తెలిసింది?

నిపు.—దొరసానిగారిమీఁది అఖండితమైన ప్రేమచేతను.

ఇరా.—నీవు మాను. మధ్యస్థురాలవుగా పలుకు.

నిపు.—వసంతునైవేద్యానికి ఆశపెట్టుకొని వున్న గౌతమయ్య చెప్పినాడు. దొరసానిగారు త్వరగా నడవండి.

ఇరా.—(అవస్థకు తగినట్లు పరిక్రమించుచు) కైపుచేత సోలిపోతూ వున్న నన్ను ఆర్యపుత్త్రుని దరిసెనానికోసం హృదయం త్వరపెడుతూ వుంది; గాని అడుగులు ముందుకు ఆడకుండా వున్నవి.

నిపు.—ఇంకేమి! ఉయ్యాలయింటికి రానే వచ్చినాము.

ఇరా.—ఇక్కడ ఆర్యపుత్రుడు లేడే!

నిపు.—దొరసానిగారు జాగ్రత్తగా చూడండి. వేళాకోళంకోసం దొరవారు ఎక్కడైనా దాంకొని వుండేరి. ప్రేంకణపుతీగలు చుట్టూరా కమ్ముకొని వుండే అశోకమున్ను రాతితిన్నెయున్ను గల యీ ఆవరణంలో మనమున్ను ప్రవేశింతాము.

ఇరా.—అలాగే.

నిపు.—(చూచి) చూడండి దొరసానిగారూ, చూడండి. మామిడి అంకురం కొరుకుతూవున్న మనలని చీమలు కుట్టినవి.

ఇరా.—ఓ కేమి యిది!

నిపు.—ఇదే వకుళావళిక అశోకవృక్షంనీడలో మాళవికకి పాదాన్ని అలంకరిస్తూ వుంది.

ఇరా.—(శంక వహించియుంచి) ఇంత వైభవం మాళవిక కెక్కడిది? నీ కేమి తోస్తుంది?

నిపు.—నాకు తోస్తుంది: ఉయ్యాలమంచి జారిపడి కాలు బెణికి దేవి అశోకదోహదానికి మాళవికని నియమించిం దని. అలాగ కాకపోతే, దేవి తాను పెట్టుకొనే అందెలజతని ఎందుకోసం పరిజనాన్ని పెట్టుకో నిస్తుంది.

ఇరా.—ఒక గొప్ప ఊహ నాకు పొడకట్టుతూ వుంది?

నిపు.—మరి ధొరవారిని వెదక వేమి?

ఇరా.—ఒకే, నా అడుగులు ఎటూ కదలకున్నవి. నా మనస్సులో గొప్ప చింత ఒకటి బాధిస్తూ వుంది. కలిగిన సందేహానికి పర్యవసానం కనుక్కుంటాను. (మాళవికను చూచి ఆత్మగతము) నా మనస్సులోని భయము న్యాయమే గదా.

బకు.—(అడుగును మాపుచు) సఖీ! ఈపారాణిరచన నీకు అందంగా వుందా?

మాళ.—నా పాదములోని దనిదీన్ని పొగడడానికి లజ్జపడుతూవున్నాను. ఈ యలంకరణశిల్పాన్ని ఎవరి దగ్గిర నేర్చుకొన్నావు?

బకు.—ఈ విద్యలో నేను దొరవారిశిష్యురాలిని.

విదూ.—లేవోయి లే, తటాలున వెళ్లి గురుదక్షిణ అడుగు.

మాళ.—అయినప్పటికి నీకు గర్వం కలగలేదు. అందుకు నాకు సంతోషం.

నిపు.—ఉపదేశానికి తగిన అనుగుణమ్ములు దొరికినందున, ఇప్పుడు గర్వము వహిస్తాను. (స్వగతము) బళీ నామాత్యము నెఱవేఱింది. (ప్రకాశము, రాగచర్చను చూచి) సఖి, ఇప్పటికి నీకు ఒకచరణానికి పారాణిరచన ముగిసింది, ఇకను నోటితో వూది తడి ఆర్పడమే తరవాయి. వూదడం యెందుకులే, ఈచోట గాలి బలంగా వున్నది.

రాజు.—వయస్యుఁడా, చూడు చూడు.

ఆ. ఆర్ద్రలాక్షతోడి యడుగుఁగెందామర
నాస్యమారుతమున నాఱఁజేత
దొరకె నిపుడు నాకుఁ దొలియవకాశంబు
సేవ సేసి తయితచిత్త మొంద. ౧౩

విదూ.—ఇందుకై నీకు సిగ్గు లేల! చిరకాలం నీవు దీన్ని క్రమంగా అనుభవిస్తావులే.

బకు.—సఖీ, మాలుతకుల యజ్ఞదాపులలాగ నీ చరణం శోభిస్తూ వున్నది. తప్పక ధొరవారి ఒడిలో దొర్లు.

[ఇరావతి నిపుణికముఖమును చూచును.

రాజు.—ఇది నాకు దీవన.

మాళ.—సఖి, అనగూడనిమాట అన్నావు.

బకు.—అనవలసినమాటనే నే నంటిని.

మాళ.—నీకు నేను ప్రియను గదా.

బకు.—నాకు మాత్రమే గాదు.

మాళ.—మరి యింకా యెవరికి?

బకు.—గుణములయందు దృఢానురాగము గల దొరవారికి కూడా.

మాళ.—అనృతం పలుకుతూ వున్నావు; ఇదే నాలో లేనిది.

బకు.—సత్యము; నీలో లేదు, కృశించి పాలిపోయిన దొరవారి సుందరావయవములలో కనబడుతూ వున్నది.

ఇరా.—ఈ చెడిపోయినది నేను మొదట అనుకొన్నట్లే ఉత్తరము చెప్పినది.

బకు.— అనురాగమును అనురాగముచేత పరీక్షించవలెనం దనే సుజనవచనాన్ని ప్రమాణీకరించు.

మాళ.—ఏమి నీయిచ్చయే ప్రమాణంగా పలుకుతున్నావా?

బకు.—కాదు కాదు; ఇవి వలపుచేత తియ్యనివి ఏలినవారినోటియక్షరాలు, మరియొకనోటినుండి నీచెవిని పడుతూవున్నవి.

మాళ.—సఖీ, దేవిని తలచుకొంటే నాహృదయము నమ్మకుండా వున్నది.

బకు.—ఓసి గోలా, తుమ్మెద కుటుంబ దని వసంతావతార సర్వభాగ్యమైన మామిడిపుష్పాన్ని రసికులు ఆవతంసించుకోరా?

మాళ.—ఈయిక్కట్టులో నీవే నాకు అత్యంతసహాయవు కావలెను.

బకు.—నలిపినకొలదీ పరిమళించేదాన్ని బకుళావళికని గానా నేను.

రాజు.—బళి, బకుళావళికా, బళి!

ఆ. భావ మాది నెఱిఁగి, ప్రస్తావముం దెచ్చి,
నెట్టివైచినంత నేర్చి పలికి,
తననిదేశమందు స్థాపించె నిది చెలిఁ;
'కామియసురు దూతికరగతంబు.' ౧౪

ఇరా.—ఓసీ, చూడుచూడు; బకుళావళిక మాళవికని తనిమీద పదము గానే లాగు చేయునో చేసింది.

నిపు.—భట్టినీ, వలపెరగనివారికైనా వుపదేశం వలపు పుట్టిస్తుంది.

ఇరా.—మరి శాసనమ్మలో కలిగినకళంక యిప్పటికి తార్కాణకట్టదిగదా! గుట్టు కనుక్కొని తర్వాత పైరొయిత్తు ఆలోచిస్తాను.

వకు.—ఇదుగో నీకాండో అదుగు కూడా అలంకరించినాను; ఇప్పుడు ఏటికి కంటికి అందెలు తొడుగుతాను. (అందెలజతను తొడుగుట నభినయించి) సఖీ, లే, అశోకం పూచేలాగ దేవిగారిపంపు నెఱవేర్చు.

[ఇరువురు లేతురు.

నిపు.—'దేవిగారిపంపు' అన్నమాట ఇప్పుడు విన్నావా?

వకు.—ఇదే ఎదటనే రాగ మెక్కి ఉపభోగానికి తగి కనబడుతూ ఉండ లేదా?

మాళ.—ఏమి! ఏలినవారా?

వకు.—ఏలినవారు గారు; అశోకపుకొమ్మలో వేలాడుతూవున్నదే చివురు గుత్తి. దానిని కొనచెవిని పెట్టుకో.

విదూ.—విన్నావటయ్యా.

రాజు.—మిత్రుడా, కాముకులకు ఇంతపాటి చాలును.

క. దొరకొన్నను సంగ మనా
తురోత్సుకుల కేను మదిని దుష్టిగొనఁ; బర
స్పరసంగనిరాశులకుఁ
శరీరలయ మేని మేలు సమరాగులకుఁ. ౧౫

[మాళవిక పల్లవావసంతము దాల్చి అశోకవృక్షమునిమీఁదికి సలీలముగా పాదమును నిగుడ్చును.]

రాజు.—వయస్యా,

ఆ. శ్రవణపల్లవము తరువునుండి కైకొని
పదము నుంచెఁ దరువుపయిని బాల;
ఇరువు రిట్లు వీరు సరిజేర మీఁదేర్ప
వంచితుండ నే నటంచుఁ దలఁతు. ౧౬

వకు.—సఖి! నీదోషము గాదు. ఇటువంటి చరణసత్కారం పొందిన్ని ఈయశోకము పూవక ఆలస్యము చేస్తే, ఇదే గుణహీనము.

రాజు.—

చ. నవశతపత్త్రకోమలములన్ మణిహంసకనాదితంబులన్
దివిజవధూవలగ్నసఖదీప్తపదంబున, సత్కృతుండవై,
పువులు నశోక, తక్షణమ పూవవయేని కృతార్థకాముకిం
దవు వరదోహదంబును వృథా హరియించెదు శైవదుష్కృతిన్. ౧౭

వయస్యుఁడా, వచనప్రసక్తితోఁ గూడ ప్రవేశింపఁగోరద.

విదూ.—రా. ఈమెను హేళనము చేస్తాను.

[ఇరువురు ప్రవేశము చేయుదురు.

నిపు.—భట్టినీ, దొరవారున్ను ఇక్కడనే ప్రవేశిస్తూ వున్నారు.

ఇరా.—ఇదే మొదటనే నేను హృదయంలో శంకించినది.

విదూ.—ఏమమ్మా, ఇది మంచిపనేనా ఏలినవారి యొుప్రియవయస్యుణ్ని ఎడమ కాలితో తన్నడం?

ఇరువురు—(తొట్రుపాటుతో) అహో ఏలినవారు!

విదూ.—వకుళావళికా, నీవు తెలిసినదానవుగదా, నీచెలిని యిటువంటితప్పు చేయకుండా నీవెందుకు మాన్పినావు గావు?

[మాళవిక భయమును నటించును.

నిపు.—భట్టినీ, గౌతమయ్య ఏమి ఆరంభించాడో చూడు.

ఇరా.—కూటులంటకున్న బాపనవాడు మఱియేలాగ బతుకుతాడు?

వకు.—ఆర్యా, ఈమె దేవిగారియాజ్ఞని నెఱవేరుస్తూవున్నది. ఈతప్పు చెయ్యడంలో ఈమె స్వతంత్రురాలు గాదు. ఏలినవారు మన్నించవలెను.

[అని తనతోఁ గూడ మాళవికను రాజునకు సాఁగిలఁబడఁజేయును.

రాజు.—అట్లయినయెడల తప్పులేదు. కల్యాణీ, లెమ్ము.

[చేయిపట్టుకొని లేపును.

విదూ.—అయితే సరే, దేవిగారిమాటని గౌరవించవలసింది.

రాజు—(విహసించి)

క. పెరయింప నో విలాసిని,
పరుషతరం బయిన పాదప స్కంధమునన్
కరభోరువ వామము నీ
చరణ మిపుడు నొవదొకొ సల మృదువు గదన్. ౧౮

[మాళవిక లజ్జ నభినయించును.

ఇరా.—అహో! ఎంత దుర్వినీతహృదయుడు ఆర్యపుత్రుడు!

మాళ.—వకుళావళికా, రా, దేవిగారికి వనవృను సెలవిత్తి మని విన్నవం చేశాము.

వకు.—అటయితే, 'నాకు సెలవిండు' అని యేలినవారితో విన్నవించుకొమ్ము.

రాజు.—కల్యాణీ, వెళ్లుదువు గాని; మఱి, అవసరప్రాప్తమయిన నాయాచనను కూడ వినుము.

వకు.—అక్కఱతో విను. అనతియ్యి దేవా.

రాజు.—

క. చిరముగఁ బ్రమదవువిరిఁ గిం
కరుఁ డితఁడును దాల్పఁ గనఁడు కల్యాణినిరో
నెరవుము స్పర్శామృత మని
తరరుచి కితనికిని దోహదవిధానమునన్.

ఇరా.—(తటాలున సమీపించి) నెరవు నెరవు. అశోకం పుష్పాలు చూపుతుందో లేదో, ఇత డైతేనో పువ్వులు ఫలములూ కూడా!

[అందఱు ఇరావతిం గని తబ్బిబ్బగుదురు.

రాజు.—వయస్యా, ఇప్పు డేమి యుపాయము?

విదూ.—వేరే యే ముంది? పిక్కబలమే.

ఇరా.—వకుళావళికా, నీవు నేర్పుతోనే ఆరంభించినావు. మాళవికా, నీవున్ను ఆర్యపుత్రునికోర్కెని తీర్చు.

ఇరువురు.—మమ్ము మన్నించు భట్టినీ. ఏలినవారి ప్రీతిని అంగీకరించడానికి మాకెవ్వరము?

[అని నిష్క్రమింతురు.

ఇరా.—అహో! మగవారిని నమ్మరాదు గదా. నేను వేటగాడిపాటచే చిక్కుకొన్న లేడిలాగ నిశ్శంకనై నా కయిన మోసాన్ని కొనసైతిని.

విదూ.—(జనాంతికము) ఇప్పు డే దయినా తగిన సమాగం బదులు చెప్పు. మ రే ముంది, పనిలో యట్టుపడ్డదొంగ కన్నం వేయడం నేర్చుకొంటూవున్నా నని చెప్పవలెనుంటుంది.

రాజు.—సుందరి, నాకు మాళవికవలన ఏప్రయోజనమును లేదు. నీవు చాల సేపు విలంబము చేయుచున్నందున ఏదో విధముగా వినోదించుచుంటిని.

ఇరా.—ఆర్యపుత్రునికి ఇట్టివినోదవస్తువు దొరికిందని నే నెఱుగక పోతిని, ఎఱిగియుంటే మందభాగ్యురాలిని యీలాగు చేసియుందును.

విదూ.—ఔ ట్లవకు. మహనీయురాలవు నీవు మహనీయు డైనయీతని దాక్షిణ్యానికి భంగం పలకడం తగునా? యదృచ్ఛగా తారసిల్లిన దేవేరిపరిజనంతో మాటయినా కూడ దండు లేని, అందుకూ న్యాయమ్ము నీవే చెప్పుదువుగాక.

ఇరా.—సరే సంకథ కానియ్యండి, ఏల న న్నాయాసపెట్టుకోవడం?

[అని కోపగించి తరలును.

రాజు.—(అనుసరించుచు) క్షమింపుము రమణిరో, క్షమింపుము.

[ఇరావతి మొలనూలు జాఱి చరణములకు చుట్టుకొన్నను పోవుచునే యుండును.

రాజు.—సుందరి, అనురక్తుని విషయమున ఈనిరపేక్షత తగదు సుమా.

ఇరా.—శఠా, నీహృదయాన్ని నమ్మరాదు.

రాజు.—

క. పరిభూతుఁడఁ గాన నన్నుఁ
నిరసింతువుగాక శఠుఁ డని దయితరో, నీ
చరణముల వ్రాలి మేఖల
నిరతిఁ వేఁడినను గినుక నీఁగమి తగవే? ౨౦

ఇరా.—ఈనా తాళయు నీపక్షమే అవలంబించినది.

[అని మొలనూలిం గైకొని దానితో రాజును కొట్ట నుంకించును.

రాజు.—వయస్యా, నిశ్చయముగా ఈతరుణి—

చ. దరికొనుకిన్కఁ గానమి నితంబతటీపరినష్టమైన బం ౨౧
గరురశనాగుణంబునను గాటముగా ననుఁ జండి వ్రేయఁగా
దొరఁకొనె, బాష్పవారిజడి తోరముగాఁ గురియంగ, వింధ్యభూ
ధరుని వలాహకావళి శతహ్రదతోఁ బ్రహరించుచాడ్పునన్.

ఇరా.—ఏమి! మళ్లీ నన్ను అపరాద్ధను చెయ్యగలవా?

[అని రశనను చేతితో అందుకొనును.

రాజు.—

తే. సాపరాధుమీఁద మాపు సేసెద వేల
యుద్యతంబు దండ ముర్వగవేణి?
విలసితమును నీవు విరివి గావించెదు
దాసజనునిమీఁదఁ దాల్చి కినుక. ౨౨

నిశ్చయముగా ఇదిగో అనుజ్ఞ యిచ్చితిని. [అని పాదములలో వ్రాలును.

ఇరా.—ఇవి మాళవికచరణాలు గావు. అవి నీకు స్పర్శదోహదాన్ని పూరిస్తవి.

[అని చేటికతో నిష్క్రమించును.

విదూ.—లేవోయి లే. నిన్ను క్షమించినది.

రాజు.—(లేచి ఇరావతిని గానక) ఏమి! ప్రియ పోనే పోయినదే!

విదూ.—వయస్యా, నీపుణ్యం మంచిది! ఈతప్పితాని కైన నిర్బంధాన్ని వేలుపులు ఇప్పటికి తొలగించినారు. కనక మనము వెంటనే అవలికి నడుతము, మళ్లీ ఆమె అంగారకుడు రాశికి ఏలాగో ఆలాగు ఇక్కడికి అనువక్రము చేసినా చేసేని.

రాజు.—అహో! మదనుని విషమత్వము!

క. చెలి నామది మ్రుచ్చిలుటక్
దలఁతు నితరప్రణతిలంఘనము నుపకృతిగాఁ;
వల పిట్లు వెట్టిగొను నా
కలికి నుపేక్షింపఁ గోపకలుషితఁ దగునే. ౨౩

[అని అందఱు నిష్క్రమింతురు.

తృతీయాంకము సమాప్తము.

చతుర్థాంకము.

[అంతట పర్యుత్సుకుఁడు రాజు ప్రతీహారితో ప్రవేశించును.]

రాజు.—(ఆత్మగతము)

చ. వినుకలి నైనబాలపయిప్రేముడిచేతను బద్ధమూల మై,
కనులకుఁ దోఁచినంతట నికామపురాగముచేఁ జిగిర్చియుఁ,
దనువును గేలనంటినకతంబున నున్బులకాళి నన్చియుఁ,
బొనరుచుఁ గాత నన్ను స్మరభూజము క్లాంతు ఫలోపభోక్తగాఁ. ౧

(ప్రకాశము) సఖుఁడా, గౌతముఁడా,

ప్రతీహారి.—జయము జయము ఏలినవారికి. గౌతమయ్య ఇక్కడ లేదు.

రాజు.—(ఆత్మగతము) ఆ! మాళవిక వృత్తాంతమును తెలిసికొని రమ్మని ఆంపితిని.

విదూషకుఁడు.—(ప్రవేశించి) నీకు జయ మగుఁగాక.

రాజు.—జయసేనా, దేవి ధారిణి ఎక్కడ నున్నదో, పాదము నొప్పికి ఏమి ప్రతిక్రియ జరుగుచున్నదో తెలిసికొని రమ్ము.

ప్రతీ.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమించును.

రాజు.—గౌతమా, నీ చెలి శ్రీమతి మాళవిక వృత్తాంతము ఏమి?

విదూ.—పిల్లిచేత బడిన కోకిల వృత్తాంతమే.

రాజు.—(విషాదముతో) వివరము చెప్పు.

విదూ.—పాపము! ఆమెని ఆపింగళాక్షి సారభాండభూమిగృహంలో మృత్యుముఖంలో లాగున వేసినది.

రాజు.—ఏమి! నా సంపర్కము పొంది—

విదూ.—అవును.

రాజు.—గౌతమా, ఎవరు మాకు ప్రతికూలురు, ఈ విధముగా దేవిని చండిని చేసినవారు?

విదూ.—వినవయ్యా మతి, నాకు పరివ్రాజిక చెప్పింది. నిన్న ఇరావతి దేవిగారిని కాలినొప్పి కొంచెం నిమ్మళంగా వున్నదా అని అడగడానికి వచ్చిందట.

రాజు.—అంతట అంతట?

విదూ.—అప్పుడు దేవి ఆమెని అడిగింది:—'వల్లభజనాన్ని చూచితివా?' అని. ఆమె బదులు చెప్పింది.—'ఏల నీ యుపచారపుమాటలు! వల్లభత్వం ఇప్పుడు పరిజనం పాలయిం దని యెఱుఁగవు.'

రాజు.—పేరు గూర్పకపోయినను ఈ ప్రస్తావము మాళవికను గూర్చిన దని నాకు శంక పొడముచున్నది. తర్వాత తర్వాత?

విదూ.—అంతట రాణిగా రడిగినకొలదీ ఇరావతి నీదుండగమంతా రాణిగారికి స్పష్టంగా శ్రుతపరిచింది.

రాజు.—అహో! అమానవతికి ఏమి దీర్ఘరోషము! తర్వాత ఏ మయినదో అన్నియును జెప్పుము.

విదూ.—తర్వాత నా చెప్పవలసిం దే ముంది? మాళవికానున్ను వకుళావళికానున్ను చేడీలు పడి నాగకన్యకలలాగ సూర్యకిరణం యెరగని పాతాళవాసాన్ని అనుభవిస్తూవున్నారు.

రాజు.—కట్టా కట్టా!

క. అమృతస్వరలఁ బరభృతిక
భ్రమరికను విబుద్ధచూత పరిలంఘటలన్

భ్రమరంధ్రంబున ద్రోచిన
సమయప్రవృత్తి సపురోగ ఝంఝ కటకటా! ౨

ఇందు ఏ మేని ఉపాయమునకు అవకాశ ముందునా ?

విదూ.—ఎట్లుంటుంది ? అ దేమనగా, సారభాండగృహంలో కాపుండేదానికి మాధవికకి దేవి యీలాగ చెప్పిపంపింది.—"నాయుంగరపు ముద్రని చూడకుండా నీవు ఈ పాతాళలని మాళవికని వకుళావళికని వదలకు." అని.

రాజు.—(నిట్టూర్పు నిగిడించి సపరామర్శముగా) మిత్రమా, ఇందు ఏ మేని ఉపాయము కలదా ?

విదూ.—కలదు.

రాజు.—ఎట్టిది ?

విదూ.—(సదృష్టిక్షేపము) ఎవరైనా కనబడకుండా వుండి వినగలరు. నీ చెవిలో చెప్తాను. (దగ్గతి) ఇట్లు ఇట్లు.

రాజు.—మంచిదే, ప్రయోగించి సాధింపుము.

ప్రతీహారి.—(ప్రవేశించి) దేవా, దేవిగారు ప్రవాతశయ్యలో కూర్చున్నారు. పాదానికి ఎఱ్ఱగంధంపూత పూసివున్నారు. పరిజనము దాన్ని చేతులో పెట్టుకొని వున్నది. భగవతి కథలు చెపుతూ దేవిగారిని వినోదపెడుతూ వుంది.

రాజు.—మేము ప్రవేశించుటకు తగినదే యీ సమయము.

విదూ.—అయ్యా నీవు వెళ్లు; నేనున్ను దేవిగారిని దర్శించడానికి పండే దైనా కానిక తెస్తాను.

రాజు.—మతి జయసేనకు తెలియఁబఱచి వెళ్లు.

విదూ.—ఆలాగే. అమ్మా, (చెవిలో) ఈలాగ. [అని నిష్క్రమించును.

రాజు.—అటయిన ప్రవాతశయ్యకు దారి చూపు.

ప్రతీ.—దేవరవారు ఇటు ఇటు.

[అంతట శయనస్థ యైన దేవియు, పరివ్రాజికయు, విభవముగా పరివారమును ప్రవేశింతురు.]

దేవి.—భగవతి, కథావస్తువు అతి రమణీయంగా వున్నది. తర్వాత మఱి?

పరి.—(కన్నుగీటుచు) పండిత తర్వాత చెప్పెదను. అదె మహానుభావుఁడు విదిశానాథుఁడు విజయంచేసినాఁడు.

దేవి.—అహో ఆర్యపుత్రుఁడు ! [రాజుంగూర్చి లేవఁ గోరును.

రాజు.—ఉపచారమునకై అలయిక వలదు.

క. అందె విడఁ దగని యడుగుం
బొందమ్మిని హేమపీఠిఁ బొనరించెదనే
సుందరి, నన్నును నిక్కెం
చం దగ దీయుగ్మమును రుజాపరిగతమున్. 3

దేవి.—జయము ఆర్యపుత్రునికి.

పరి.—దేవా, విజయివి గమ్ము.

రాజు.—(పరివ్రాజికకు నమస్కరించి కూర్చుండి) దేవీ, నొప్పి సయింపఁగూడి యున్నదా ?

దేవి.—మునుపటికంటె సహ్యంగా వుంది.

[అంతట జన్నిదముతో బొట్టనవ్రేలిని బిగియఁ జుట్టుకొని
వేగిరపాటున విదూషకుఁడు ప్రవేశించును.]

విదూ.—కావు కావు దేవా, సర్పరూపి మృత్యువు నన్ను కరిచినది.

[అందఱును దిగులు అభినయింతురు.

రాజు.—కటకటా కటకటా! ఎక్కడ తిరుగు చుంటివి?

విదూ.—దేవిగారిని దర్శించడానికి ఆచారపు చేకానుకపువ్వుకోసం ప్రమదవనానికి వెళ్లితిని.

దేవి.—అయ్యో! అయ్యో! నేనే బ్రాహ్మడికి ప్రాణసందేహానికి కారణం అయితిని.

విదూ.—మతి అశోకపుపూగుత్తికోసం చేతికొన సాపగానే సర్పరూపిగా యముడు నన్ను కరిచినాడు. ఇల్లివిగో రెండు కోరకాట్లు. [అని చూపును.

పరి.—అట్లైన, కాటును కోసి వైచుట మొదటిపని, అని చెప్పుదురు. ముందుగా ఇతనికి అది చేయుఁడు.

రాజు.—భగవతీ,

ఆ. కాటుఁ గోయుటేని కాల్చివైచుటయేని,
గంటినుండి నల్లఁ గార్చుటేని,
దంశనంబు గల్గు తత్క్షణంబున నైనఁ
బ్రాణరక్షణకు నుపాయము లివి. ౪

ఇప్పుడు మతి విషవైద్యులవని. జయసేనా, తటాలున ధ్రువసిద్ధిని రప్పింపుము.

ప్రతీ.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమించును.

విదూ.—అయ్యో! పాపి మృత్యువు నన్ను మింగివేసిందే!

రాజు.—ఆ! భయపడకు. కాటువకు విష మెక్కకపోవుటయుం గలదు.

విదూ.—అయ్యో, నే నేలాగ భయపడకుందును! నా ఒళ్లంతా చిమచిమలా డుతూవుంది! [అని విషవేగమును రూపించును.

దేవి.—అయ్యో! వికారము అశుభాన్ని చూపుతూ వున్నది! ఓసీ, ఇతణ్ని పట్టుకోండి పట్టుకోండి.

[పరిజనము వేగిరపాటున పట్టుకొనును.

విదూ.—(రాజును చూచి) ఓహోయి, నీకు బాలసఖుణ్ణి, కనక, దాన్ని విచారించి పుత్రులు లేని మాయమ్మకి యోగక్షేమాలు నడుపు.

రాజు.—భయపడకు గౌతమా. నిబ్బరంగా నుండు. ఇదిగో ఇప్పుడే వైద్యుఁడు నీకు మందు చేయును.

జయ.—(ప్రవేశించి) దేవా, తమయాజ్ఞ విని ధ్రువసిద్ధి యేమని విన్నపంచేసుకొన్నాడంటే, గౌతమయ్యని అక్కడికే తీసుకొరమ్మన్నాడు.

రాజు.—అటయిన కొజ్జాలచేత మోయించుకొని యితనిని ఆయనకడకు కొని పొమ్ము.

జయ.—అలాగే.

విదూ.—(దేవిని చూచుచు) అమ్మా, బతుకుతానో లేదో, ఈయనకొలువులో నేను నీయెడల చేసిన నాయపరాధాలన్నీ మన్నించు తల్లీ మన్నించు.

దేవి.—చిరకాలము జీవించు.

[విదూషకుఁడును ప్రతీహారియు నిష్క్రమింతురు.

రాజు.—పాపము! ఇతఁడు పుట్టుపిఱికి, యథార్థనాముఁ డైనధ్రువసిద్ధికిఁ గూడ సిద్ధి కలుగు నని నమ్ముతున్నాఁడు!

జయ.—(ప్రవేశించి) జయం జయం యేలినవారికి. ఉదకుంభవిధానానికి సర్పముద్ర కావలెనట, దాన్ని సంపాయించం డని ధ్రువసిద్ధి మనవి చేసుకొంటున్నాడు.

దేవి.—ఇదుగో పాముముద్రతోడి వుంగరం. తర్వాత దీన్ని నాచేతికే ఇయ్యి.

[అని ఇచ్చును.

రాజు.—కార్యము నెఱవేఱినతర్వాత నాకు మాట తెలియఁజేయుము.

జయ.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమించును.

పరి.—దేవా, గౌతముఁడు నిర్విషుఁ డని జాప్యదయము చెప్పుచున్నది.

రాజు.—అట్లే అగుఁగాక.

జయ.—(ప్రవేశించి) దేవా, విషవేగము నిష్క్రమించి గౌతమయ్య రవంత సేపటిలో స్వస్థపడ్డాడు.

దేవి.—అహా పుణ్యము ! నాకు నింద తప్పింది.

జయ.—మఱి మంత్రిగారు వాహీతకులవారు మనవిచేస్తున్నారు.—' రాచ కార్యం విశేషంగా మాట్లాడవలసింది వున్నది. అందుకోసం ఏలినవారు దర్శనం అనుగ్రహించవలెను.' అని.

దేవి.—ఆర్యపుత్రుఁడు కార్యసిద్ధికై పోవునుగాక.

రాజు.—(లేచి) దేవి, ఈచోట ఎండ తగులుచున్నది. దీనికి చలువయుపచారము మంచిది. కావున సెజ్జను మఱియొకతావునకు కొనిపోవలయును.—

దేవి.—పిల్లలారా, ఆర్యపుత్రునిమాటప్రకారం చెయ్యండి.

పరిజనము.—అలాగే.

[పరివారముతోఁగూడ దేవి నిష్క్రమించును.

రాజు.—జయసేనా, చాటు దారిని నన్ను ప్రమదవనమునకు తోడ్కొనిపొమ్ము.

జయ.—ఇటు ఇటు దేవరవారు.

రాజు.—గౌతమకృత్యము సమాప్త మయినదిగదా.

జయ.—ఆయినది.

రాజు.—

ఆ. ఇష్టసిద్ధికొఱకు నేకాంతసాధు వొ
పన్నకంబి దనుచు నెన్నుకొనియు,
జయముఁగూర్చి యిపుడు సందియంపడఁ జొచ్చి,
కాతరత్వ మొందుఁ జేత మహహా !

విదూషకుఁడు.—(ప్రవేశించి) జయ మొందు వయస్యా. నామంగళారంభాలన్నీ సిద్ధించినవి.

రాజు.—జయసేనా, నీవును నీ నియోగమును చూచుకొమ్ము.

జయ.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమించును.

రాజు.—వయస్యుఁడా, మాధవిక కేవలము తెలివితక్కువది. అ దేమియు విచారింప లేదా ?

విదూ.—దేవిగారి ముద్దుటుంగరాన్ని చూచినతర్వాత ఎందుకు విచారిస్తుంది!

రాజు.—ముద్రికను గురించి నేను చెప్ప లేదు. 'అయిష్టులకు ఏల విడుదల ! దేవిగారు తనపరిజనము ఉండఁగా న్నిన్ను పంపిన దేల?' ఇట్లని యిన్ను మాధవిక అడిగి యుండవలసినది.

విదూ.—అడగనే అడిగింది. అప్పటికి తోచిన ఉత్తరం నేను ఈలాగ చెప్పి నాను.

రాజు.—ఏలాగున ?

విదూ.—నే నీలాగంటిని. "జోశ్యులు రాజుగారితో 'మీనక్షత్రం ఇప్పుడు దుష్టగ్రహపీడను పొంది వున్నది, అందుకై బందీలనందరినీ చెఱలనుంచి విడుదల చెయ్యవలసింది' అని చెప్పినారు. ఆమాట విని ఇరావతి చిత్తాన్ని కాచుకొంటూ దేవి నాతో 'గౌతమయ్యా, ఏలినవారు విడిపిస్తున్నా రని చెప్పి నీవే మాళవికని విడిపించ వయ్యా,' అని నన్ను పంపించినది." అని. అంతట 'సరిగానే ఉన్నది.' అని మాధవిక ఆపని చేసింది.

రాజు.—(విదూషకునిఁ గవుంగిలించుకొని) మిత్రుఁడా! నీవు నేను ప్రియుఁదను కామా.

క. తెలివి యొకటె గాదు సుమా
చెలులకు నిష్ప్రాప్తి కుపమ చెప్పున దెల్లన్,
చెలువుగఁ దెల్లము సేయున్
జెలిమియు సూక్ష్మమును గార్యసిద్ధిపథమ్మున్. ౬

విదూ.—మతి త్వరగా పద. సముద్రగృహంలో ప్రియసఖితో సహా మాళవికని ఉంచి నీకోసం నే నిక్కడికి వచ్చినాను.

రాజు.—ఇదె నేను చెలిని గౌరవించెదను. ముందు నడువు.

విదూ.—రా మతి. (పరిక్రమించి) ఇదే సముద్రగృహం.

రాజు.—(ఆశంకతో) వయస్యా, ఇదె చేతులతో పువ్వులు కోయుచు ఇరావతి పరిచారిక చంద్రిక ఇటు వచ్చుచున్నది. మనము ఈగోడచాటున దాఁగుద్దము.

విదూ.—అహో! దొంగలును కాముకులును చంద్రికని పరిహరించవలసినది గదా.

[ఇద్దఱును ఆ చెప్పినట్లు చేయుదురు.

రాజు.—గౌతముఁడా, నీసఖి నన్ను ఎట్లు ఎదురు సూచుచున్నదో? రమ్ము, ఈకిటికీనుండి నీసఖిని చూతము.

విదూ.—అలాగే.

[ఇరువురును చూచుచుందురు.

[అంతట మాళవికయు వకుళావళికయు ప్రవేశింతురు.]

వకుళావళిక.—చెలీ, ఏలినవారికి మ్రొక్కవే.

మాళవిక.—నమస్కారము దేవరకు.

రాజు.—నా చిత్తరువును నిర్దేశించి పలుకుచున్న దని తలంచెదను.

మాళ.—(సంతోషముతో ద్వారముపైపు చూచి) ఏలినవారేరీ? ఓసీ, నన్ను వంచనచేస్తూవున్నావు.

రాజు.—మిత్రమా, ఈసుందరీ రత్నంపుహర్ష విషాదముల చేత సంతుష్టుండను.

క. రవి పొడిచినఁ గ్రుంకిన నే
యవి సంప్రాప్తంబు లగు సితాంబుజమునకుఁ
సూవదనవదనంబును న
య్యవస్థలు క్షణాన రెండు నధివసియించెన్. ౭

వకు.—ఇ దేమిటి? చిత్తరువులో ఏలినవారు లేరూ?

ఇరువురు.—(ప్రణమిల్లి) జయము ఏలినవారికి.

మాళ.—సఖి, యిప్పుడు చిత్తరువులోని ప్రాణేశ్వరుని తిలకించగా ఏలాగున తనివి తీరుతూవున్నదో ఆలాగున అప్పుడు సముఖాన చూడగా తీరకపోయింది గదా!

విదూ.—ఏమయ్యా, విన్నావూ? ఈమెగారు చిత్తరువులో ఏలాగు చూచిందో ఆలాగు నిన్ను సాక్షాత్తుగా చూడలే దని అంటూ వున్నది. ఇప్పుడు నీవు వ్యర్థంగా రత్నాభరణాన్ని మంజుష యేలాగో ఆలాగ యౌవనగర్వాన్ని వహిస్తూ వున్నావు.

రాజు.—మిత్రుఁడా, కుతూహలము గల దైనను స్త్రీజనము స్వభావము చేత దిట్టతనము లేనిదిగదా చూడు.

ఆ. ప్రథమసంగతమున వాంఛించుఁ గాంతుల
సోయగంబు నెల్లఁ జూడఁగోరఁగ;
కాని పడవు వారిపైని నిండారంగ
వీక్షణంబు లాయతేక్షణలకు. ౮

మాళ.—చెలీ, ఇదిగో దొరవారిప్రక్కను ఇరావతి.

మాళ.—చెలీ, దొర అదక్షిణుడుగా కనబడుతున్నాడు. ఎట్లన, ఈయన చెలిజనము నెల్ల మాని ఒకతెముఖాన్నే గురిపెట్టి చూస్తూ వున్నాడు.

వకు.—(ఆత్మగతము) చిత్తరువులోని ప్రతిమని నిజమైనదొరనిగా తలచి ఈమె అసూయపడుతూవున్నది. కానీ ఈమెని కొంచెము తమాషాచేస్తాను. (ప్రకాశము) సఖి, ఈమె దొరవారికి ప్రియగ్గదా.

మాళ.—అటయితే, ఎందుకు నే నిప్పుడు నన్ను ఆయాసపెట్టుకోవడం?

[అని అసూయతో పెడమొగం బగును.

రాజు.—చూడు నీ సఖిముఖమును:—

భ్రామముడిచేతఁ జిత్రకము పొక్కఁగఁ బ్రస్ఫురితాధరోష్ఠ యై
రమణి యసూయ నాస్యము మరల్చిన యీచతురంపు హాసుచే
రమణునిమీఁద వానియపరాధములం గొనుకిన్కఁ బెల్పు వి
భ్రమలలి తాభినీతి గురువర్య సుశిక్షితఁ జూపఁగాబలెన్. ౯

విదూ.—ఓదార్చడానికి ఇప్పుడు సిద్ధపడు.

మాళ.—గౌతమయ్య కూడా ఇక్కణ్ణే ఈయన్ని సేవిస్తూవున్నాడు.

[మరల స్థానాంతరాభిముఖి కాఁగోరును.

వకు.—(మాళవికను ఆఁపి) ఇప్పుడు నీవు కోపగించినావుగావా?

మాళ.—నేను చాలసేపు కోపగించానని తలిస్తేవేని ఇదిగో కోపాన్ని వెనకకి లాగివేశాను.

రాజు.—(సమీపించి)

తే. కలువకంటిరో, నామీఁదఁ గసలు నిట్లు
చిత్రగతచేష్టకే వహించెద వి దేమి!
నన్ను గను నేన చెంతనున్నాఁడ నీదు
దాసతముఁడ ననన్యసాధారణుండ. ౧౦

వకు.—జయము ఏలినవారికి.

మాళ.—(ఆత్మగతము) ఏమి యిది! చిత్తరువులోని దొరమీద నేను అసూయపడితిని!

విదూ.—ఏమి నీవు ఉదాసీనునిలాగ ఉన్నావు?

రాజు.—నీసఖి నమ్మరాని దయినందున.

విదూ.—అలాగ చెప్తావేమి? ఈమెనా నీవు నమ్మలేవు?

రాజు.—విను మరి:—

ఉ. నేత్రపథంబునం గలను నిల్చి క్షణంబున దిచ్చుమెమా మగున్,
చేతికి దక్కి కౌఁగిటికిఁ జిక్కి తటాలున నష్ట యయ్యెడిన్,
ఈ తెగ కల్లకూటముల హృచ్ఛయుఁ డింతుని నన్ను నేచునే,
యాతురతన్ మదీయ మన మేవగ నమ్మఁ గెప్పు మిత్రమా. ౧౧

బకు.— సఖి, సారెసారెకు నీవు ప్రభువుని మోసగించినావు; కనుక యిప్పుడు నీమీద ఆయనకి నమ్మకం పుట్టేలాగ చేసుకో.

మాళ.—సఖి, మఱి నాకైతేనో మందభాగ్యురాలికి ప్రభువుతోడి స్వప్నపు కూటమికూడా అబ్బ దాయెను.

బకు.—ఏలినవారే యీమెకు ఉత్తరం ఇయ్యవలెను.

రాజు.—

తే. ఉత్తరం బేల నీచెలి కువిద, నన్నె
యిచ్చికొంటివి; వలరాచచిచ్చు సాక్షి;
ఏకతపుసేవకుఁడ నాదు నేను సఖికిఁ
గాని, యెప్పుడు సేవ్యుండఁ గాను జుమ్ము. ౧౨

బకు.—అనుగృహీత నైతిని.

విదూ.—(పరిక్రమించి, వేగిరమున) బకుళావలికా, జింక బాలాశోకవృక్షపు చిగుళ్లని కొఱకడానికి వస్తూవుంది. రా నీవు, దీన్ని తోలేతాము.

బకు.—ఆలాగే. [అని తరలును.

రాజు.—ఇట్లు మమ్ము కాచుటయందు వయస్యుఁడు జాగరూకుఁడుగా నుండ వలయును.

విదూ.—ఇది కూడా గౌతమునికి చెప్పవలెనుగదా. [పరిక్రమించును.

బకు.—గౌతమయ్యా, నేను ఇక్కడ దాగివుంటాను. నీవు వాకిట కావలివుండు.

విదూ.—తగును. [బకుళావలిక నిష్క్రమించును.

విదూ.—(పరిక్రమించి, కాంచి) ఇది స్ఫటిక శిలాతలము. ఇక్కడ కూర్చుంటాను. (అట్లుచేసి) ఆహా! శిలావిశేషపు తాకుడు ఎంతహాయిగా వున్నది!

[అని నిద్రంగూరును. మాళవిక భీతయై నిలుచుండును.

రాజు.—

తే. విడుము సుందరి, కూటమివెఱపు విడుము
తడవుగా నిన్ను వలచిన దయితునెడల;

ఏను సహకారుఁడనుగ నాయెడను దాల్పు
బండిగురివెంద లతిక విభ్రమము నీవు. ౧౩

మాళ.—దేవా, దేవిగారికలని భయముచేత నాప్రియంకూడా నేను చేయ లేక ఉన్నాను.

రాజు.—భయపడకు.

మాళ.—ఇప్పుడు నాకు భయం తీర్చేదొరవారు దేవిని చూచినప్పుడు పడ్డ పాటున్ను నేనున్ను చూచేవున్నాను.

రాజు.—

తే. దక్షిణత్వం బనఁ గులవ్రతంబు సూవె
పక్వబింబాధరోష్ఠిరో, బైంబికులకు.
మఱి, మదీయంబు లసువులో మదిరనేత్ర
బద్ధములు నీపయిని జిక్కు వలపుఁద్రాట. ౧౪

కావున చిరకాలానురక్తుని ఈజనుని అనుగ్రహింపుము.

[అని కౌఁగిలింత నభినయించును. మాళవిక నాట్యముచే పరిహరించును.

రాజు.—నవవధువులు వలరాచ కేళిలోనికి దిగువిధము రమణీయముగదా. అదెట్లన నీమె:—

మ. మొలనూల్వ్రీడుపఁ బూను వ్రేళ్లకయి నాఁపుర్ వేపథూనాంగియై,
బలిమిం గౌఁగిటఁ గ్రువ్వఁ గప్పును గరద్వంద్వంబుచేఁ జన్గవర్;
ఎలమిం గ్రోలఁగఁ బక్ష్మలాక్షుము మొగం బైత్తర్ బెడంబోగ్గదుర్;
జెలి వ్యాజంబుననేని నన్ను సుఖుఁ జేసెం గోర్కెసేఁతల్ బలెర్. ౧౫

[అంతట ఇరావతియు నిపుణికయుం బ్రవేశింతురు.]

ఇరావతి.—ఒసే నిపుణికా, సముద్రగృహపు నడవగదిలో గౌతమయ్య ఒంటరిగా కనబడ్డాడని చంద్రికచేత నీవు చెప్పిపంపినవృత్తాంతము నిజమేనా?

నిపుణిక.—నిజమే కాకపోతే భట్టినికి తెలుపుదగునా?

ఇరా.—అటయితే, అక్కడికే వెళ్దాము. ప్రాణసంకటమునుంచి తప్పిన వాణ్ణి ఏలినవారి ప్రియస్నేహితుణ్ని చూడడానికిన్ని—

నిపు.—భట్టినిమాట ఇంకా సావకాశంలాగ ఉన్నది.

ఇరా.—ఇంకొకందుకు కూడాను; చిత్తరువులోని యేలినవారిని మన్నన వేడు కోడానికిన్ని.

నిపు.—అటయితే సాక్షాత్తు ప్రభువునే ఎందుకు వేడుకోరాదు ?

ఇరా.— ఓసి ముద్దరాలా, చిత్రగతుడు ఆర్యపుత్రుడు ఎటువంటివాడో, వేరొకతెమీద మనసుపెట్టినవాడున్ను అటువంటివాడే. కేవలం నాచేసిన ఉపచారాతిక్రమాన్ని తుడిచి వేయడానికి ఈయారంభము.

నిపు.—ఇటు ఇటు భట్టిని.

[ఇరువురును పరిక్రమింతురు.

చేటి.—(ప్రవేశించి) జయము భట్టినికి. దేవిగారు చెప్పతూవున్నారు.—'ఇది నాకు మత్సరానికి కాలంగాదు. కేవలం నీగౌరవాన్ని పెంచడానికి చెలికత్తెతో కూడా మాళవికని సంకిళ్లువేయించితిని. నీ కిచ్ఛ యైతే ఆర్యపుత్రునితో కూడా నీకోసము విజ్ఞాపనచేస్తాను. నీయిష్ట మేమో తెలుపు.' అని.

ఇరా.—నాగరికా, దేవితో మనవిచేయి : 'దేవిని నియోగించ...నికి మే మెవరము ? పరిజనాన్ని దండించడంచేత దేవిగారు నామీద స్నేహాన్ని చూపించినారు. మఱియెవరిప్రసాదంచేత ఈజనము వర్ధిల్లుతున్నది ?'

చేటి.—అలాగే [అని నిష్క్రమించును.

నిపు.—(పరిక్రమించి, చూచి) ఇదుగో సముద్రగృహ ద్వారమున బజారులోని యెద్దులాగ గౌతముడు కూర్చునియే నిద్రపోతూ వున్నాడు.

ఇరా.—అయ్యో పాపం. విషవికారం ఇంకా నిశ్శేషం కాలేదు కాబోలు.

నిపు.—ముఖంలో కళ చక్కగానే వుంది. పైగా ధ్రువసిద్ధి గదా కుదిర్చినవాడు. కనక ఇతనికి కీడు గలుగుతుందని భయపడ నక్కఱలేదు.

విదూ.—(స్వప్నములో పలవరించును.) అమ్మా, మాళవికా.

నిపు.—భట్టిని విన్నదా ? ఈహతాశుడు తమపని నెఱవేరుస్తాడని వీనిని ఎవరు నమ్మవచ్చును ! ఎల్లకాలము మీవల్లనే స్వస్తివాచనమోదకాలచే పొట్ట నిండించుకొని ఇప్పుడు మాళవికని పలవరిస్తూ వున్నాడు !

విదూ.—ఇరావతిని మించినదానవు కమ్మా.

నిపు.—ఇది మహాభయము ! పాముకువెఱచిన యీబాపనబంధువును పాములాగే వంకరయిన యీ చేపాటికఱ్ఱతో స్తంభంచాటునుంచి భయపెడతాను.

ఇరా.—తగినదే ఉపద్రవం ఈకృతఘ్నుడికి.

[నిపుణిక విదూషకునిమీద చేపాటికఱ్ఱను వైచును.

విదూ.—(తటాలున మేల్కొని) కావుకావు ! ఓవయస్యా, నామీద పాము పడ్డది.

రాజు.—(తటాలున వచ్చి) భయపడకు భయపడకు.

సాళ.—(వెంటవచ్చి) దేవా, తటాలున వెలువడకు; పాముంటూ వున్నాడు.

ఇరా.—అయ్యో అయ్యో! ప్రభువుకూడ ఇటే వరుగున వస్తున్నాడు!

విదూ.—(ప్రహాసములో) ఏమిరా! చేపాటికఱ్ఱ యిది! ఇది వెంగలిమల్లితో పాముకాటులాగ గాయంచేసుకోవడం వాస్తవంగానే ఫలించిం దని. నేను అదలి పోతిని.

[అంతట పటాక్షేపముగా వకుళావళిక ప్రవేశించును.]

వకు.—దొరవారు ప్రవేశించ వద్దు. ఇక్కడ వంకరగా పోకుతూ సర్పంలాగ కనబడుతూ వున్నది.

ఇరా.—(రాజును తటాలున దరిసి) నిర్విఘ్నంగా మిథునానికి పగటిసంకేతం సెలవతిందా? [అందఱును ఇరావతిం గని సంభ్రాంతు లగుదురు.

రాజు.—ప్రేయసీ, ఈయుపచారము అపూర్వముగా నున్నది.

ఇరా.—వకుళావళికా, సంతోషం! దూత్యధికారంవిషయంలో నీప్రతిజ్ఞ సెలవతింది.

వకు.—అనుగ్రహించు భట్టినీ. నే నేమి చేసినానో ప్రభువునే అడుగు. కప్పలు పలుకత వని అందుచేతనా దేవేంద్రుడు భూమిపై వర్షించడం?

విదూ.—పోనీగాని, నీ వగపడ్డమాత్రాన ఈదొడ్డవాడు నీప్రణిపాతాతిక్రమాన్ని మఱచి పోయినాడు. నీవు మాత్రము ఇప్పటికిన్ని అనుగ్రహం తాల్చకున్నావు.

ఇరా.—కోపగించి నే నిపుడు ఏమిచేయగలను?

రాజు.—ఇది యిట్లు; నిమిత్తము లేని కోపము నీకు తగదు.

తే. ఎన్నఁడు శుభాంగి, నీమోము నెనసె నిట్లు
క్షణమయినఁ గిన్కచేఁ గెంపు కతము లేక?
అహి కలుషితేందు మండల యగునె రాత్రి
పర్వమునఁ గాక? చెప్పుమా ప్రాణదయిత. ౧౬

ఇరా.—తగ దని ఆర్యపుత్రుడు వచించినమాట మిక్కిలి తగియున్నది. మాభాగ్యములు ఇతరల్లను చెందియుండగా ఇక మళ్లీ కోపగించి పరిహాసపాత్ర మగుదునా?

రాజు.—నీవు వేఱుగా తలచుచున్నావు. నే నేమో సత్యముగానే ఇట కోపమునకు కారణముం గానకున్నాను. ఏలన్న—

క. చన దపరాధుల నేనియు
ననుగుల దండింపఁ బండు వగుదినములలో,

తని విడిపించితి వీరలఁ;
బ్రణమిల్లఁగ నాకు వీరు వచ్చినవారల్. ౧౭

ఇరా.—నిపుణికా, పోయి దేవితో విన్నవించు. ఇప్పుడు దేవిగారిపక్షపాతము స్పష్టమయిన దని.

నిపు.—అలాగే [అని నిష్క్రమించును.

విదూ.—(ఆత్మగతము) అయ్యో! అనర్థం సంభవించింది! బంధనమునుంచి తప్పిన పెంపుడు గువ్వ మార్జాలికంట బడినది.

నిపు.—(ప్రవేశించి) యదృచ్ఛగా కనబడి మాధవిక చెప్పింది. ఇది యీలాగ జరిగిం దని. [అని చెవిలో చెప్పును.

ఇరా.—(ఆత్మగతము) సర్వము జతపడ్డది. ఈబాపనబంధువు చేసిన పాడు పన్నాగ మిది. (విదూషకుని చూచి, ప్రకాశము) ఇది యీకామతంత్రమంత్రి నీతి.

విదూ.—అమ్మా, నీతిలో ఒక అక్షరమైనా చదివివుంటే గాయత్రిని కూడా మఱచిపోదును.

రాజు.—(స్వగతము) ఈసంకటమునుండి ఎట్లు తప్పించుకొందును.

జయసేన.—(ప్రవేశించి తొట్రుపాటుతో) దేవా, కుమారి వసులక్ష్మి బంతివెంట పరుగెత్తుతూ వుండగా పింగళవానరంచేత చాలా భయపడి దేవిగారి ఒడిలో కూర్చుండి పెనుగాలిలో చిగురాకులాగ వణుకుతూ కొంచెమైనా కుదుట పడకుండా వున్నది.

రాజు.—కట్టా! పసితనమున భయము మెండు!

ఇరా.—ఆర్యపుత్రా, త్వరగా వెళ్లు, త్వరగా వెళ్లు ఓదార్చడానికి; భయమువల్లనైన వికారము పిల్లకి హెచ్చిపొయ్యేని.

రాజు.—నేను పోయి బాలను తెలివిగొల్పెదను. [అని పరిక్రమించును.

విదూ.—బళిరా! పింగళవానరుడా! బళి! సంకటములో నీ పక్షాన్ని చక్కగా కాచితివి.

[రాజు, విదూషకుఁడు, ఇరావతి, నిపుణిక, చేటియు నిష్క్రమింతురు.

మాళ.—సఖీ, దేవిని తలుచుకొంటే నాగుండెలు తల్లడిల్లుతున్నవి. ఇంకా ఏమి అనుభవించవలసివస్తుందో ఎఱుగనే!

[నేపథ్యమున]

ఆశ్చర్య మాశ్చర్యం! దోహదం చేసి అయిదు దినాలు నిండకముందే బంగా రశోకం మొగ్గలు తొడిగింది. వెళ్లి దేవిగారికి తెలుపుతాను.

[ఇరువురు విని హర్షింతురు.

బకు.—ఊరుకోవే సఖీ, దేవిగారు మాట తప్పరు.

మాళ.—అయితే ప్రమదవనపాలిక వెంబడినే ఉంటాను.

బకు.—అలాగే చేతాం.

[అని నిష్క్రమింతురు.

చతుర్థాంకము సమాప్తము.

చతుర్థపంచమాంకములనడుమ ప్రవేశకము.

[అంతట ఉద్యానపాలిక ప్రవేశించును.]

ఉద్యానపాలిక.—నేను బంగారపశోకానికి సత్కారాలు గావించి తిన్నె కట్టితిని. మఱి ఆజ్ఞని నెఱవేర్చినా నని దేవికి తెలుపుకొంటాను. (పరిక్రమించి) అహో! దైవం ఇప్పటికి మాళవికమీద కరుణించినది. ఏలా గనగా, ఆమె మీద ఆవిధంగా చండియైన దేవి ఈయశోకపు పువ్వులవృత్తాంతంచేత ప్రసన్నురాలవుతుంది. దేవి యిప్పు డెక్కడ ఉండును? (చూచి) అహో! దేవిగారి పరిచారకుడు ఇతఁడొకడు గుజ్జువాడు సారసకుఁడు, లక్కముద్ర వేసిన చందుగాను చేత బెట్టుకొని మందిరమునుంచి బైటికి పోతూవున్నాడు; ఇతణ్ణి అడుగుతాను.

[అంతట యథానిర్దిష్టుఁడు కుబ్జుఁడు ప్రవేశించును.]

ఉద్యాన.—(సమీపించి) సారసికా, ఎక్కడికి వెళ్లుతున్నావు?

సార.—మధుకరికా, వేదపారాయణంచేసే బాపలకి నిత్యదక్షిణ ఇయ్యవలెను. అందుకోసం పురిహోతయ్యవారిచేతికి దీన్ని యియ్యడానికి.

ఉద్యాన.—ఎందుకోసం?

సార.—ఎప్పటినుంచి సేనాపతిగారు జన్నపుగుఱ్ఱానికి కాపుగా భర్తృదారకుణ్ణి వసుమిత్రుణ్ణి నియోగించినారో అప్పటినుంచి దేవిగారు పుత్రుని ఆయుష్యుకోసం పద్దెనిమిది వరహాల దక్షిణ దక్షిణకి తగిన బ్రాహ్మణులకి ఇప్పిస్తూవున్నారు.

మధు.—మఱి దేవి యెక్కడ వుంది? ఏమి చేస్తూ వుంది?

సార.—దేవి మంగళగృహంలో ఆసనస్థురాలై విదర్భదేశంనుంచి తోబుట్టువు వీరసేనుడు పంపినజాబును లేఖకులు చదువుతూ వుంటే వింటూవుంది.

మధు.—మఱి విదర్భరాజు వృత్తాంత మేమి!

సార.—వీరసేనుడి నాయకత్వాన నడిచినట్టివి ఏలినవారి విజయ సేనలు విదర్భనాధుణ్ణి వశీకరించినవి. అతని దాయాదుడు మాధవసేనుడు విడుదల పొందినాడు. అతడు పంపినవాటిని తెలపాడు గనుక రత్నాలు వాహనాలు చాలా మంది శిల్పకారికలు పరిజనులు అనే కానికలని తెచ్చినదూత వచ్చివున్నాడు, రేపు ఏలినవారిని దర్శనం చేస్తాడు.

ఉద్యాన.—వెళ్లు, నీపనిచూచుకో, నేనున్నూ దేవిగారిని చూస్తాను.

[అని నిష్క్రమింతురు

ప్రవేశకము సమాప్తము.

పంచమాంకము.

[అంతట ప్రతీహారి ప్రవేశించును.]

ప్రతీహారి.—నన్ను అశోకసత్కారంలో పనివడియున్నదై దేవి ఆజ్ఞాపించింది. "ఆర్యపుత్రునికి మనవిచెయ్యి. ఆర్యపుత్రునితోగూడ అశోకవృక్షపుపుష్పశ్రీని ప్రత్యక్షంగా చూడగోరుతున్నాను." అని. అందుకోసం ధర్మాసనస్థులు ఏలినవారు ఇటు వచ్చేదాకా కనిపెట్టుకొని వుంటాను. [అని పరిక్రమించును.

[నేపథ్యమున]

వైతాళికులు ఇరువురు.—అయ్యారే! దండప్రయోగముచేతనే శత్రుశిరంబులపైని ఏలినవారు వర్తిల్లుచున్నారు!

ప్రథముఁడు.—

సీ. విదిశా పురీ సంగి నది తటంబులయందుఁ
బిక కల వ్యాహార విలసితముల
నుద్యానవనముల నుద్భూతరూపుఁ డౌ
మరుఁడవు నా నీవు మధుదినముల
నాత్తరతివి పర మానందథువులందుఁ
గడపుచున్నాఁడ వఖండబిరుద,
తననాటిపై దాడి సనిన, నీపరిలోని
విజయకుంజరములు విడిసినంత

తే. వాని కాలానములు గాఁగ వెఱలుకతనఁ
బడిన నఱదలు గుఱుతులై పరిఘవిల్ల,
వరదయొద్దులఁ గలమేటి తరులతోడ
వరద, నీరిపుఁడును నీకు వంగినాఁడు. ౧

ద్వితీయుఁడు.—

చ. మిన్నలు బీరముం గవులు మెచ్చి నుతించిరి గీతి నిర్భరన్
బన్నుగ నీవిదర్భభువిఁ బాడుగఁ గాంచి కథాప్రసక్తికిన్,
నిన్ను విదర్భభూపుసిరి నిర్భరధాటిని నాఁచికొంటకున్,
వెన్నను బట్టిచేఁ బరిఘపీవర బాహుల భైమిఁ గొంటకున్. . ౨

ప్రతీ.— అదే జయధ్వనుల గొల్లు; ఏలినవారు ధర్మాసనంనుంచి లేచినారు. ఇటే వస్తున్నారు. నేనున్నూ వీరిద్రోలనుంచి కొంచెం జరిగి ఈమొగసాల వాకిటిగదిలో నిలిచివుంటాను. [ఏకాంతమున నిలుచును.

[అంతట విదూషకునితో రాజు ప్రవేశించును.]

రాజు.—

తే. కవయ దుర్లభ యైన యాకాంతఁ దలఁచి,
బలవితతులు విదర్భుని వ్రాల్చుట విన్కి
వర్ష ధారలహాతి నాతపమునఁ గుడుచు
తమ్మివలె డెంద మొందె దుఃఖమ్ము సుఖము. 3

విదూ.—నాకు తోస్తుంది, నీవు కేవల సుఖమునే పొందుతా వని.

రాజు.—అ దెట్లు ?

విదూ.—నేడు పండితకౌశికితో దేవి ఆనతిచ్చింది-"భగవతీ, అలంకరించే నేత్ర్తనని నీకు గర్వము కలదేని, మాళవిక నెమ్మేన విదర్భదేశపు పెండ్లియలంకారాన్ని చూపించు." అని. ఆమె చేత మేలుగా అలంకృత యై ఒకవేళ మాళవికమ్మ నీకోరికని తీరుస్తుంది.

రాజు.—సఖుఁడా, ఈసు మాని నాకోరికనే నెఱవేర్పుటయు ధారిణీదేవి యందు తదీయ పూర్వచరితలచేత సంభావనీయము.

ప్రతీ.—(సమీపించి) జయం ఏలినవారికి. దేవిగారు మనవి చెయ్యమన్నారు. బంగారపశోకపు పువ్వుశ్రీని విలకించడానికి అంగీకరించడంచేత ఏలినవారు నా ప్రయత్నాన్ని సఫలీకంచవలె నని.

రాజు.—దేవిగారు అక్కడనే ఉన్నారుగదా?

ప్రతీ.—అవును. దేవిగారు కడమరాణివాసాలని తగినట్లు సత్కరించి పంపివేసి మాళవికా ప్రధాన మయిన తనపరిజనంతోకూడ ఏలినవారిని ఎదురుచూస్తూవున్నారు.

రాజు.—(సంతోషముతో, విదూషకుం గాంచి) జయసేనా, ముందునడువు.

ప్రతీ.—ఏలినవారు ఇటు ఇటు.

[అందఱు పరిక్రమింతురు.

విదూ.—(చూచి) ఓయిమిత్రుఁడా, ఏమి! ప్రమదవనంలో వసంతుడు యౌవనము ముదిసినట్లు కనబడుతూవున్నాడు!

రాజు.—నీ వన్నది సరియే. ఇదె యిప్పుడు-

తే. రాలు గోరంట పిందెల రాజిలోన
మావిపిందెల భేదంబు మఱుఁగ దెదుర;
పరిణతిని డాయు ఋతుశ్రీ జవ్వనము నాదు
మదిని దమికొల్పుచున్నది మాసరముగ. ౪

విదూ.—(పరిక్రమించి) ఓహో! ఇదే ఆబంగారపశోకము! పూగుత్తుల మాలాన అలంకారము పొందినట్లున్నది; చూడవయ్యా నీవు.

రాజు.—ఇది మొదట పూవక తామసించుట యుక్తమే. ఏలన, ఇది యిప్పుడు మఱి దేనికిని లేనిశోభను దాల్చినది చూడు.

క. తొలుత వసంతవిభవముఁ
గొలయించిన యయ్యశోక విటపుల నెల్లం
గల పువ్వు లెల్ల దీనం
విలసితదోహదమునం బ్రవేశింపఁబలెఁ. ౫

విదూ.—నీకోరిక తీరలాగున్నదోయి; ఎట్లన;—మనము దగ్గిరవున్నా ధారిణీదేవి మాళవికని తనప్రక్క నుండనిచ్చింది.

రాజు.—(సంతోషముతో) చూడుము మిత్రుఁడా,

క. సనుఁగూర్చి దేవి లేచెడి
   వినయంబున వెంట లేచు బ్రేయసితోఁ దా,
   వనజమును గేలఁగొనఁ దలఁ
   పని జనవరలక్ష్మితోడి వసుమతి వోలెన్. ౬

[అంతట దేవియు, మాళవికయు, పరివ్రాజికయు, విభవంబుగా
పరివారంబును ప్రవేశింతురు.]

మాళవిక.—(ఆత్మగతము) ఈ కౌతుకాలంకారానికి కారణం యెరుగుదును. అయినా నాహృదయము తామరాకులోని నీటిలాగ తల్లడిల్లుతున్నది. నాయెడమ కన్ను మాటిమాటికి అదురుతున్నది.

విదూ.—ఓ యవస్యుఁడా, పెండ్లికూతురివేషాన మరీ శోభిస్తూవున్నది సుమా మాళవిక.

రాజు.—చూచుచున్నాను. ఈభామామణి—

తే. అనతిలంబి దుకూలవాసిని శుభాంగి
   యలఁతి తొడవులె ధరియించి హావణు మించు
   విరళతుహినత నక్షత్రవితతు లొప్ప
   నెలపొడువ నున్న మధుమాసనిశయుఁబోలె. ౭

దేవి.—(సమీపించి) జయము జయము ఆర్యపుత్త్రునికి.

విదూ.—దేవిగారు వర్ధిల్లవలెను.

పరి.—దేవా, విజయ మొందుము.

రాజు.—భగవతి, నమస్కరించుచున్నాను.

పరి.—అభీష్టసిద్ధి యగుఁగాక.

దేవి.—(చిఱునవ్వుతో) ఆర్యపుత్త్రా, ఈయశోకవృక్షాన్ని తరుణీజనసహాయునికి నీకు సంకేతగృహం చేశినాము.

విదూ.—ఓయి ఆరాధితుడ వైనావు.

రాజు.—(సలజ్జముగా అశోకముకడకు పరిక్రమించుచు)

తే. తగినదే యిట్టి నీదు సత్కారములకు
   నీయశోకంబు దేవి, యు దెట్లనన్న-
   నిది మధుశ్రీనియోగంబు నెడగఁ దోఁచి
   తెలిపె నీపూన్కపైఁ బ్రీతి నలరుగములు. ౮

విదూ.—ఓయి, నిర్భయముగా నీవు ఈయావనవతిని చూడుము.

దేవి.—ఏయావనవతిని?

విదూ.—అమ్మా, బంగారపశోకపు పువ్వులక్ష్మిని.

[అందఱును కూర్చుందురు.

రాజు.—(మాళవికను గాంచి ఆత్మగతము) హా! కష్టము సుమా యీసన్నిధి విరహము.

క. వెలయుదు నేఁ గోకముగతి,
వెలయుచునున్నయది కోకివిధమునఁ బ్రియయున్;
కలయిక మా కొల్లక తా
నెల్లకొన్నది నసుమ దేవి నిశయుంబోలెన్.

కంచుకి.—జయము జయము దేవరవారికి. మంత్రిగారు మనవిచేయుచున్నారు. "విదర్భదేశమునుండి వచ్చినకానుకలో ఇరువురు శిల్పకారికలు దారిబడలికచేత నలుగుదుపడియుండిరని అప్పుడు సన్నిధికి కొనిరాలేదు. ఇప్పుడు ఏలినవారిని దఱియఁదగియున్నారు; పంపుటకు నాజ్ఞ వేఁడుచున్నాను." అని.

రాజు.—వారిని ప్రవేశపెట్టుము.

కంచుకి.—ఏలినవారియాజ్ఞ. (అని నిష్క్రమించి వారిని తోడ్కొని ప్రవేశించి) అమ్మాయీ, ఇటు రండి, ఇటు.

ప్రథమ.—(జనాంతికము) రజనికా, అపూర్వ మయినప్పటికిన్ని ఈరాచనగరు ప్రవేశించగా నాయంతరాత్మ ప్రసన్న మవుతూవుంది!

ద్వితీయ.—జ్యోత్స్నికా, నాకున్ను అలాగేవుంది. కలదు కదా లోకవాదము, రాఁగలసుఖాన్నేమి దుఃఖాన్నేమి మనస్సులోనియవస్థ సూచిస్తుం దని.

ప్రథమ.—అది యిప్పుడు సత్య మగును గాక.

కంచుకి.—వీఁడుగో ప్రభువు, దేవేరితోఁగూడ నున్నాఁడు. మీ రిరువురును దగ్గఱకు పొండు.

[ఇరువురును సమీపింతురు. మాళవికయు, పరివ్రాజికయు ఆచేటికలను చూచి ఒండొరులం జూచుకొందురు.

ఇరువురు.—(ప్రణమిల్లి) జయము ఏలినవారికి. జయము దేవిగారికి.

రాజు.—కూర్చుండుఁడు. [ఇరువురును కూర్చుందురు.

రాజు.—ఏశిల్పమును మీరు నేర్చినారు.

ఇరువురు.—దేవా, మేము సంగీతము నేర్చుకొనియున్నాము.

రాజు.—దేవి, వీరిలో నొకతెను నీవు తీసికొమ్ము.

దేవి.—మాళవికా, ఇటు చూడు. వీరిలో ఎవతెని నీవు సంగీతంలో సంగాతకత్తెనిగా ఇచ్చగిస్తావు?

ఇరువురు.—(మాళవికం గని) అహో! భర్తృదారిక! (అని ప్రణమిల్లి) జయము భర్తృదారికకు.

[ఆమెతో కూడ బాష్పములు విడుతురు. అందఱును ఆశ్చర్యముతో చూతురు.

రాజు.—మీ రెవరు? ఈతరుణి యెవరు?

ప్రథమ.—దేవా, ఈమె మా దొరకూతురు.

రాజు.—అ దెట్లు?

ఇరువురు.—ప్రభూ, వినవలెను. ఏలినవారి విజయసేనలు విదర్భనాథుణ్ణి వశీకరించి బంధనమునుంచి విడిపించిన కుమారుడు మాధవసేనుడు కలడే, అతని చెల్లెలు మాళవిక యీమె.

ధారిణి.—ఏమీ! రాజకుమారియా యీమె! చందనాన్ని నేను పావుకోళ్లుగా దాల్చి కీడొందించితిని.

రాజు.—మఱి యీకోమలి యిట్లేల యయినది?

మాళ.—(నిశ్వసించి ఆత్మగతము) విధివిలాసము చేత.

ద్వితీయ.—ప్రభువుగారు చిత్తగింపవలెను. మా దొరకుమారుఁడు మాధవసేనుడు దాయాదులచేత పట్టుపడినంతట, అతనిమంత్రి సుమతిగారు మాబోటిపరిజనాన్ని వదలివేసి ఈమెని గూఢంగా తొలగించుకొనిపోయినారు.

రాజు.—ఇంత వట్టు మేము వినియున్నాము. తర్వాత తర్వాత?

ఇరువురు.—అటుపైని మాకు తెలియదు.

పరివ్రాజిక.—అటుపై వృత్తాంతమును మందభాగ్యను నేను చెప్పెదను.

ఇరువురు.—కౌశికిగారిగొంతువలె వినబడుతూవుంది.

మాళ.—అవును.

ఇరువురు.—యతివేషాన ఆర్యకౌశికిని కనుక్కోలేకపోయినాము. భగవతి, మ్రొక్కుతున్నాము. [అని ప్రణమిల్లుదురు.

పరి.—మీకు మేలగుఁ గాక.

రాజు.—ఏమి! వీరు నీకు ఆప్తవర్గమా?

పరి.— అట్లే ఇది.

విదూ.—అటయిన భగవతీ, ఈమె మిగతవృత్తాంతాన్ని చెప్పు.

పరి.—(వైక్లబ్యముతో) వినుఁడు. మాధవసేనునిమంత్రి సుమతి నాయన్న యని తెలియుఁగుఁడు.

రాజు.— తెలిసినది. అటు పైని? అటు పైని?

పరి.—ఆయన, మాధవసేనుఁడు, అట్లు ఇడుమలో పడఁగా, ఈమెను నాతోఁ గూడ తోడ్కొని దేవరతోడి సంబంధమును ఆసించి యీ వైదిశనగరమునకు వచ్చుచున్న యొక బాటసారుల బిడారుతోఁ గలసికొన్నాఁడు.

రాజు.—తర్వాత? తర్వాత?

పరి.—ఆ వర్తకులసాతు దారిబడలిక తీర్చుకొనుటకై అడవిలో బస చేసినది.

రాజు.—అంతట? అంతట?

పరి.—అంతట, ఆసాతును—

తే. దొనలవారులకట్లు రొమ్మునను గ్రాల
విల్లు దాల్చి యులియుచు నావిర్భవించి
మడిమదాఁక నెమలిపురితోడవ్రేల
కానిఫ్రాకను దాఁకెఁ దస్కరబలంబు. ౧౦

[మాళవిక భయము రూపించును.

విదూ.—అమ్మా, భయపడకు; నడిచిపోయిన వృత్తాంతాన్ని గదా భగవతి చెప్పుతూవుంది.

రాజు.—అంతట? అంతట?

పరి.—అంతట, ముహూర్తము సేపు పోరి, దొంగలదండు సాతువాదులను పాఱఁదోలినది.

రాజు.—అటుపైని ఇప్పుడు కష్టతరమైనవార్తను వినవలసియున్నది.

పరి.—అంతట నాయన్న—

ఆ. పరులచేత దొసఁగు పడనీక నీ బాల
నిడుములోనఁ గావఁ దొడరి సుమతి,
స్వామితత్పరుండు స్వామిఋణముఁ దీర్చెఁ
బ్రియతమంబు నసువు ప్రీతి నిచ్చి. ౧౧

ప్రథమ.—హా! కుమతిగారు హతులైరా!

ద్వితీయ.—అందువల్ల గదా భర్తృదారిక ఇటువంటి యవస్థపాలయినది!

[పరివ్రాజిక అశ్రువులు గార్చును.

రాజు.—భగవతీ, దేహధారుల కెల్లను ఇట్టిదే లోకయాత్ర. యతి స్వామి యన్నమును సఫలీకరించిన యామహానుభావుఁడు శోకింప దగినవాఁడు గాఁడు. తర్వాత?

పరి.—అంతట నేను మూర్ఛపాలైతిని. నేను తెలిసినప్పటికి ఈమె కంటికి కనఁబడకపోయెను.

రాజు.—భగవతి గొప్ప యిక్కట్టును అనుభవించినది!

పరి.—అంతట అన్న దేహమునకు అగ్ని సంస్కారము గావించి పొందియు క్రొత్తదైన వైధవ్యదుఃఖము ననుభవించుచు మీ దేశముం జొచ్చి యీ కాషాయ యుగళము గ్రహించితిని.

రాజు.—యుక్తము. సజ్జనులమార్గ మిది. తర్వాత తర్వాత?

పరి.—ఈమె అడవినుండి వీరసేనుని, వీరసేనునుండి దేవిని, చేరినది. దేవియింట ప్రవేశ మొందిన నేను ఈమెను గాంచితిని. ఇది యీకథకు అవసానము.

మాళ.—(ఆత్మగతము) ఇప్పుడు ఏలిక యేమి చెప్పునో గదా!

రాజు.—అహో! వినిపాతములు పరిభవమును తెచ్చును!

తే. దేవిపదమున కర్హ యీ తెఱవ యకట
పనిగొనంబడ నైనది వరవుడుగను;
జలక మాడంగఁ దడుపుగాఁ జలువపట్టు
వలువ దాల్పంగఁబడియెడువడువు దోఁప ౧౨

దేవి.—భగవతీ, మాళవిక అభిజాత్యవంతురా లని నీ వెఱిగియుండిన్ని చెప్ప కుండడం సరిగా లేదు.

పరి.—పాపము శమించును గాక. కారణము కలిగియే నేను చెప్పకుంటిని.

దేవి.—ఏ మాకారణము?

రాజు.—చెప్పఁదగిన దేని చెప్పుము.

పరి.—వినుఁడు. ఈమె తండ్రి బ్రదికి యుండఁగా వాక్సిద్ధిగలవాఁడు సాధు వొకఁడు దేవతోత్సవాగతుఁడు నాకడ నిట్లు ఆదేశించినాఁడు—'ఈమె సంవత్సర మాత్రము పరవృత్తి ననుభవించి తర్వాత తగినభర్తను పొందును' అని. ఎటుగక తప్పు

ఆ. భర్త నిన్ను వీరపత్ని లోసాధ్వుల
మూర్ధమందు నిల్పె ముదిత మున్నె;
వీరమాత వనెడువిఖ్యాతి యిపు డబ్బెఁ
గూఁతుఁబోలె నీకుఁ బుత్త్రివలన. ౧౬

దేవి.—భగవతి, నాపుత్రుడు తండ్రివలె వీరు డైనందుకు సంతుష్టురాలిని.

పరి.—మౌద్గల్యా, గున్న ఏనుఁగు పరికానిని అనుకరించినది.

కంచుకి.—

తే. ఇంతవిక్రాంతియును మాకు నించుకేని
యీబుడుతయందు వింతగా దితని కీర్తి
అఱయబింధనవహ్నికి నౌర్వునట్లు
దుష్ప్రధర్షణుఁడవు జన్మమునఁడవు గాన. ౧౭

రాజు.—మౌద్గల్యా, యజ్ఞసేనునిమఱదిని మాని, కడమబందుల నెల్ల విడుదల సేయవలసినది.

కంచుకి.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమించును.

దేవి.—జయసేనా, వెళ్లి ఇరావతి లోనైనరాణివాసాలకి పుత్రునివిజయ వృత్తాంతాన్ని నివేదించు.

ప్రతీ.—అలాగే. [అని తరలును.

దేవి.—పోదుగాని రా.

ప్రతీ.—(వెనుకకు మరలి) ఇదుగో వచ్చితిని.

దేవి.—(జనాంతికము) నేను అశోకదోహదానికి నియోగించినప్పుడు మాళవికకి ప్రతిజ్ఞ చేసిఉంటినిగదా, దాన్నిన్ని ఈబాలికకులాన్నిన్ని చెప్పి, నామాటగా నీవు ఇరావతిని, నాసత్యంనుంచి నన్ను తప్పించమని, అనునయించవలసింది.

ప్రతీ.—దేవిగారియాజ్ఞ. (అని నిష్క్రమించి, మరల ప్రవేశించి) పుత్రవిజయానికి సంతోషించిన రాణివాసాల వగలకి నేను మంజూష నైనాను.

దేవి.—ఇదేమి ఆశ్చర్యమా! ఈయభ్యుదయం నాకున్న వారికిన్ని సమానమే గదా.

ప్రతీ.—(జనాంతికము) దేవీ, ఇరావతి మరి విన్నవిస్తుంది. ఏలిక నైన నీవు తొలుత ఇచ్చినమాట తప్పిపోవడం తగదు గదా.

దేవి.—భగవతి, ఆర్యుడు సుమతి తొలుత సంకల్పించినప్రకారం మాళవికని నీయనుజ్ఞతో ఇయ్యడానికి కోరుతూ వున్నాను.

పరి.—ఇప్పుడును నీవే ఈమెకు స్వామినివి.

దేవి.—(మాళవికను చేయి పట్టుకొని) ప్రియంచెప్పినందుకు తగిన పారితోషికంగా ఆర్యపుత్రుడు ఈమెని మాళవికని పుచ్చుకోవలెను.

[రాజు లజ్జచే ఊరకుండును.

దేవి.—(చిఱునవ్వుతో) ఆర్యపుత్రుడు నన్ను సరకుచేయడా యేమీ?

విదూ.—దేవీ, ఇది లోకమర్యాద గదా, కొత్తపెండ్లికొడుకు ప్రతివాడున్ను లజ్జావశుడు కావడం.

[రాజు విదూషకునిం గ్రాంచును.

విదూ.—అది కాకుంటే, దేవిగారే ప్రేమాతిశయంతో దేవీపదపూర్వకంగా ఇస్తే మాళవికని దేవరవారు ప్రతిగ్రహించ నిచ్ఛగిస్తారు.

దేవి.—రాజకుమారికి ఈమెకి పుట్టుకే దేవీశబ్దాన్ని ఇచ్చింది. స్తుతి పునరుక్తి యెందుకు?

పరి.—అట్లు గాదు.

ఆ. ఆకరమునఁ బుట్టి నది యయ్యు మణిజాతి
భవ్యసంస్కారణముఁ బడయ దేని
కాంచనంబుతోడఁ గల్యాణి యొట్లు
యోగమును భజింప యోగ్యమగును? ౧౮

దేవి.—మన్నించు భగవతీ. అభ్యుదయకథలో నేను తలంచనైతిని. జయసేనా, నీవు వెళ్లి తెల్లపట్టు వలువ తీసుకొనిరా.

ప్రతీ.—దేవిగారియాజ్ఞ (అని నిష్క్రమించి, పట్టువలువం దెచ్చి ప్రవేశించి) దేవీ, ఇదుగో.

దేవి.—మాళవికకు (మేలుముసుంగు వైచి) ఆర్యపుత్రుడు ఇప్పుడు ఈమెని ప్రతిగ్రహించును గాక.

రాజు.—దేవీ, నీయాజ్ఞకు మే మెదురాడుదుమా?

పరి.—అహా! ప్రతిగృహీత యైనది!

విదూ.—అహో! దేవిగారి యనుకూలత!

[దేవి పరిజనమును చూచును.

ప్రతీ.—(మాళవికం దరిసి) జయం భట్టినిగారికి.

[దేవి పరివ్రాజకను చూచును.

పరి.— ఇది నీయందు వింత గాదు.

క. ప్రతియువతిచేత నైనను
బతినాఁగాధింత్రు భర్తృవత్సలలు సతుల్
ఇతరధునీశతములఁ దమ
పతిఁ జేర్చు సముద్రగ స్రవంతుల పోల్కిన్.

నిపుణిక.—(ప్రవేశించి) జయము ఏలినవారికి. భట్టిని ఇరావతి మనవి చేస్తున్నది—"అప్పుడు నేను ఉపచారాతిక్రమంచేత ప్రాణేశ్వరునియెడల ఏమి అపరాధం చేస్తినో, అది ప్రాణేశ్వరునికి అనుకూల మాచరించడమే అయినది. ఇప్పుడు కోరకొండిన ప్రాణేశ్వరుడు ప్రసాదమాత్రంచేత నన్ను ఆదరించవలె" నని!

దేవి.—నిపుణికా, తప్పక ఆర్యపుత్రుడు ఈమెచేసిన సేవను తెలుసుకొనును.

నిపు.—అనుగృహీత నైతిని.

పరి.—దేవా, ఈయుక్తసంబంధముచేత కృతార్థుఁడైన మాధవసేనుని గౌరవించుటకు పోయెదను.

దేవి.—భగవతి మమ్ము విడిచి వెళ్లడం యుక్తం గాదు.

రాజు.—భగవతి, నాపత్రాయించుజాబులలోనే అయనకు నీవు పలికెడు అభినందనవచనములను వ్రాయించెదను.

పరి.—మీయొక్కయనుగ్రహముచేత నేను అస్వతంత్రురాలను.

దేవి.—ఆర్యపుత్రా, నీకు ఇంకను ఏమి ప్రియము చేయుదును?

రాజు.—ఇంకనుం ప్రియ ముండునా! అయినను ఇట్లగును గాక.—

[భరతవాక్యము]

ఉ. నీవు ప్రసన్నవక్త్రవయి నిత్యము నవ్వుచుండు చండిరో; యింకనే విమతార్థ మీవరమె నిన్నిటు వేఁడెద నానతుండనై
ఏవి యలభ్యముల్ ప్రజల కీతివిరామము మున్ను గాఁగఁ దా
భూవరుఁ డగ్నిమిత్రుఁ డిలఁ బ్రోచుచుఁ గాచుచు నుండు సర్వముల్.

[అని అందఱు నిష్క్రమింతురు.

పంచమాంకము సమాప్తము.

ఆంధ్ర-మాళవికాగ్నిమిత్ర నాటకము

సంపూర్ణము.

PRINTED AT THE INDIA PRINTING WORKS, MADRAS.